# అత్యున్నత శిఖరాలను విద్య తోనే అధిరోహించాలి





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 12 నవంబర్ 2026
పేజీలు : 8




# నిర్మల్‌కు కరువు ఎందుకొచ్చింది?

గోదావరి ఒర్సుకొని పారే జిల్లాలో తొమ్మిది కరువు మండలాలు ఎట్లయితయ్..

కాళేశ్వరం పంపులు ఆన్‌చేస్తే.. ఎస్సారెస్పీ నిండి సరస్వతీ కాలువతో కడెం, సదర్మాట్‌లకు నీళ్లు వచ్చేవి కాదా?

కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులను వాడుకోవడం చేతనైతలేదు ..

బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలను గెలిపిస్తే ఏం లాభమొచ్చింది?


నిర్మల్ 'రైతు గర్జన' సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**నిర్మల్**

గోదావరి ఒర్సుకొని పారే నిర్మల్ జిల్లాలో తొమ్మిది మండలాలు కరువు మండలాలు ఎట్లయితయ్. అసలు నిర్మల్ జిల్లాకు కరువు ఎట్లా వస్తది. జిల్లాలో కడెం, సదర్మాట్, సుద్దవాగు, స్వర్ణ ఇన్నీ ప్రాజెక్టులు పెట్టుకొని, గోదావరి నదిని పక్కన పెట్టుకొని, పంపులు ఆన్‌చేస్తే నీళ్లు నిండే సౌలత్ పెట్టుకొని.. ఎందుకు వచ్చింది కరువు నిర్మల్ రైతులు ఆలోచించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ రైతు గర్జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జూలైలోనే కాళేశ్వరం ఎత్తిపోయమని మేము అడిగితే పట్టించుకోలేదని.. ఆ నీళ్లు కనక ఎత్తిపోసి ఉంటే ఇవాళ ఎస్సారెస్పీలో నూరు టీఎంసీల నీరు ఉండేదని, అక్కడి నుంచి సరస్వతీ కెనాల్‌తో మీ సదర్మాట్ బ్యారేజీ, కడెం ప్రాజెక్టులకు బ్రహ్మాండంగా నీళ్లు వచ్చే పరిస్థితి ఉండేదన్నారు. అందుకే నీను నిర్మల్ వేదికగా అడుగుతున్నా రేవంత్‌రెడ్డిని మన ఎస్సారెస్పీ ఎందుకు ఎండింది? ఆంధ్రా ప్రాజెక్టులు ఎందుకు నిండినయ్ సమాధానం చెప్పు. ఆంధ్రాకు నీళ్లు, తెలంగాణకు ఎక్కిళ్లు ఎందుకో సమాధానం చెప్పాలంటూ నిలదీశారు.

18

# ఉమ్మడి ఆదిలాబాద్ రాజకీయాల్లో మళ్లీ వేడి.....!




పదేళ్లలో మారిన ప్రజాతీర్పు.. 2028 పై పార్టీల దృష్టి కేటీఆర్ పర్యటనలు.. కవిత కొత్త పార్టీ..

సీఎం రేవంత్ సంక్షేమ పథకాల ప్రచారం.. ఆసక్తికరంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు

# రాష్ట్రంలో 6 లక్షల మంది గిగ్ వర్కర్లు..



# అక్కపల్లిగూడెం పాఠశాలను సందర్శించిన దిక్సూచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రంజిత్ కుమార్

**జన్నారం,నవంబర్11(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని ఐదు పాఠశాలలను దత్తత తీసుకొని, వాటికి కావలసిన కనీస సౌకర్యాలు కల్పిస్తున్న దిక్సూచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అమెరికాలో స్థిర పడిన జన్నారం మండలం కిష్టపూర్ వాసి భూముల రంజిత్ కుమార్ బుధవారం రోజున అక్కపల్లిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల చదువు, చక్కని క్రమశిక్షణ, పాఠశాలలో కల్పించిన సౌకర్యాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలకు కావలసిన మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు అంకం కరుణ, అజ్మీర్ రమేష్, పనస మౌనిక, నెమలికొండ కృష్ణ, మంజుల, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమాదేవి, మండల విద్యాధికారి




రాజేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, జిల్లా ఎఫ్ఎల్ఎన్ పరిశీలకులు సత్యనారాయణ, శ్రీకర్, రమేష్ తదితరులు పాల్గొని రంజిత్ కుమార్ గారిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలను దత్తత తెలుసుకొని వాటిని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న భూముల రంజిత్ కుమార్ ను పలువురు అభినందించారు.

# ఆసిఫాబాద్ ఆసుపత్రిలో జనరిక్ మెడికల్ షాప్ ప్రారంభం

## చౌక ధరలకే నాణ్యమైన మందులు

## కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ నవంబర్ 11 ప్రజా జ్యోతి** జెనరిక్ మెడికల్ షాపుల ద్వారా రోగులకు చౌక ధరలకే నాణ్యమైన మందులు లభిస్తాయని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన జెనరిక్ మెడికల్ షాప్‌ను ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు (సూపరింటెండెంట్) డాక్టర్ కిరణ్‌లతో కలిసి కలెక్టర్ అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్రాండెడ్ మందులతో పోలిస్తే జెనరిక్ షాపులలో ప్రజలకు 20 శాతం నుండి 80 శాతం వరకు భారీ రాయితీతో మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలు అలాగే రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలతో పాటు తక్కువ ధరకే మందులు అందించడమే లక్ష్యంగా ఈ షాపులను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ వైద్యులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# విద్యారంగ అభివృద్ధికి ఆజాద్ సేవలు చిరస్మరణీయం

### యువత ఆయన ఆశయాలను కొనసాగించాలి: కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, నవంబర్ 11 ప్రజా జ్యోతి** దేశంలో విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎం.డి. అహ్మద్ తదితరులతో కలిసి ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడి గా, దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా ఆజాద్ దేశాభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. మహాత్మా గాంధీతో కలిసి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. విద్యారంగానికి ఆయన అందించిన



సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. మహనీయుల ఆశయాలను యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తిరుపతి, కౌన్సిలర్లు సాలాంబిన్ అహ్మద్, బాలకృష్ణ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అలీబిన్ అహ్మద్, మైనారిటీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతు గర్జనకు మంచిర్యాల గులాబీ దండు



**మంచిర్యాలరూరల్ నవంబర్11(ప్రజాజ్యోతి)** నిర్మల్ వేదికగా నిర్వహిస్తున్న రైతు గర్జన సభకు మంచిర్యాల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఈ సభకు మద్దతుగా బిఆర్ఎస్ నాయకుడు పుస్కూర్ రాంమోహన్ రావు నాయకత్వంలో పార్టీ నాయకులు బయలుదేరారు.రైతాంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న పోరాటానికి మద్దతు ప్రకటించేందుకు నాయకులు నిర్మల్ సభకు పయనమయ్యారు.పార్టీ నాయకులు,కార్యకర్తల్లో సభ పట్ల ఉత్సాహం కనిపించింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్,అత్తి సరోజ, మాధవరపు శ్రీలత రామారావు, ఎడ్ల శంకర్, మహమ్మద్ తాజుద్దీన్,బండి పద్మ,గంగులు,ప్యాట జనార్దన్ మహమ్మద్ రఫీ, మహమ్మద్ షకీల్, బోర్లకుంట రాజయ్య, ఉప్పెర రవీందర్,మహేష్, సోమిడి శమహేందర్, తొంటి ఉమాకాంత్, ఈసారపు శ్రీనివాస్,గుమ్మడి వెంకటేశ్వర్లు,కర్రె ఉమా, బొమ్మన మహేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

### తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన

### మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు




**మంచిర్యాల, 11, నవంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, గొప్ప విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని బుధవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్-1 కోఆర్డినేటర్ ఎం.డి. రిజ్వాన, యూనిట్-2 కోఆర్డినేటర్ ఎస్. సత్యరాణి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్య యొక్క ప్రాముఖ్యత, సమాజ అభివృద్ధిలో విద్య పోషించే కీలక పాత్ర, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందించాల్సిన ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. విద్య ద్వారానే వ్యక్తిగత వికాసంతో పాటు సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పత్తి సునీత, వైస్ ప్రిన్సిపల్ వహీదా, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొని జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# మంచిర్యాల జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు పరిహారం అందించాలి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్

**మంచిర్యాల, 11, నవంబర్ (ప్రజాజ్యోతి):**వర్షాభావ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు మంచిర్యాల జిల్లాను తక్షణమే కరువు ప్రాంతంగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శి కొండు బానేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోవడం, భూగర్భ జలాలు అడుగంటడం, సాగునీరు అందక పెట్టుబడులు నష్టపోవడం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. జిల్లాలో కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా అంచనా వేసి బాధిత రైతులకు తక్షణ ఉపశమనం కల్పించాలని కోరారు. కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు వరి పంటకు ఎకరాకు రూ.30 వేలు, పత్తి, మిర్చి పంటలకు ఎకరాకు రూ.50 వేలు, కూరగాయలు, ఇతర పంటలకు ఎకరాకు రూ.20 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి అంతరాయం కలగకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి కొరత నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అన్నారు. పశువులకు మేత కొరత లేకుండా ఉచితంగా లేదా రాయితీపై పశుగ్రాసం సరఫరా చేయాలని




కోరారు. గ్రామస్థాయి నుంచి కరువు ఉపశమన చర్యలు ప్రారంభించి గ్రామాల వారీగా పంట నష్టం, తాగునీటి ఎద్దడి, పశుగ్రాస సమస్యలను గుర్తించి బాధితులకు సహాయం అందించాలన్నారు. కరువు కారణంగా ఉపాధి కోల్పోతున్న వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, చిన్న, సన్నకారు రైతుల కోసం ఉపాధి హామీ పనులను విస్తరించి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. రబీ సాగు సాధ్యం కాని ప్రాంతాల్లో రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం కల్పించాలని, నీరు అందుబాటులో ఉన్న బోరుబావుల వినియోగంలో రైతులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువులు, బావులు, భూగర్భ జలాల లభ్యతను బట్టి ఆరుతడి పంటల సాగుకు అవకాశం కల్పించాలన్నారు. కౌలుకు భూములు తీసుకొని సాగు చేసిన వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి కూడా పంట నష్టపరిహారం అందించాలని, ప్రత్యామ్నాయ పంటలకు గిట్టుబాటు ధర లభించని సందర్భాల్లో ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు, భూగర్భ జలాలు, తాగు, సాగునీటి లభ్యతకు సంబంధించిన సమగ్ర వివరాలను వెల్లడించాలని కోరారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పరిశ్రమలకు సరఫరా చేస్తున్న నీటిని సమీక్షించి ప్రజల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కరువు ప్రభావిత పేద కుటుంబాల ఆహార భద్రత కోసం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 14 నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని కోరారు. కరువు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలన్నారు. జిల్లా పరిధిలో పరిష్కరించగల సమస్యలపై వెంటనే చర్యలు చేపట్టి, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలపై సమగ్ర నివేదికలు పంపించాలని సూచించారు. రైతులకు హామీలకే పరిమితం కాకుండా ఆచరణాత్మకంగా ఆర్థిక సహాయం అందించాలని, కరువు ప్రభావంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా, గ్రామీణ ప్రజల జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి కరువు బాధిత రైతులకు న్యాయం చేయాలని కొండు బానేష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఇందారపు రాజేష్, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరాల ప్రహ్లాద్, ఎలిగేటి భీమేష్, ఎడ్ల బాపు, కమ్మరి చంద్రయ్య, గజ్జల వెంకన్న, కంబాల రాజం, మాడవి దౌలత్ రావు, చెన్నూర్ శంకర్, ఎలగల సంపత్, అశోక్, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలి

### కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలి
### జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నిరసన
### అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

**మంచిర్యాల, 11, నవంబర్ (ప్రజాజ్యోతి):**కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణనలో ఓబీసీ కాలమ్‌ను చేర్చి, ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని కోరుతూ బుధవారం హాజీపూర్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బుధవారం వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలనలో 1931లోనే కులగణన చేపట్టారని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ బీసీ కులగణన చేపట్టకపోవడం బీసీల పట్ల వివక్షకు నిదర్శనమని విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీసీ కులగణన చేపడతామని ప్రకటించినప్పటికీ ఆ హామీ కార్యరూపం దాల్చకపోవడం బాధాకరమన్నారు. దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా బీసీ కులగణన కోసం ఉద్యమాలు కొనసాగుతున్నాయని, బీసీ సమాజం చేస్తున్న న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చి కులగణన చేపడితే బీసీల వాస్తవ జనాభా వెల్లడవుతుందని, తద్వారా చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతోపాటు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో ప్రస్తుతం అమలవుతున్న రిజర్వేషన్లను పెంచాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే కేంద్ర పాలకులు వెనుకడుగు వేస్తున్నారని ఆరోపించారు. బీసీ కులగణనకు అనుకూలంగా దేశంలోని పది రాష్ట్రాల శాసనసభలు తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించాయని, దేశంలో గుర్తింపు పొందిన 27 రాజకీయ పార్టీలు సైతం బీసీ కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశాయని గుర్తుచేశారు. ఇంతటి విస్తృత మద్దతు ఉన్నప్పటికీ కులగణన చేపట్టకపోవడం బీసీలపై వివక్ష, కుట్రగా భావించాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జనగణనలో ఓబీసీ కాలమ్‌ను చేర్చి, ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ అంశాన్ని బీసీ సమాజం ముందుకు తీసుకెళ్లి, బీజేపీ ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని, బీసీ సమాజం ముందు ఆ ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పెద్దళ్ల చంద్రకాంత్ (ఎం.టెక్), శకపురి భీంసేన్ తదితరులు పాల్గొన్నారు.



## మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా దందెర విలాస్ ఏకగ్రీవ ఎన్నిక..



**బెజ్జూర్11 నవంబర్ (ప్రజాజ్యోతి):** బెజ్జూర్ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా పాపన్‌పేట్ గ్రామానికి చెందిన దందెర విలాస్ ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎంఎల్ఏ. డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం ఆధ్వర్యంలో, ఓబీసీ మోర్చా జిల్లా ఇంచార్జి విష్ణుదత్తు సమక్షంలో, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఎల్కరి దామోదర్ అధ్యక్షతన ఈ నియామకం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దందెర విలాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎల్కరి దామోదర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని, దేశం, ధర్మం, పార్టీ కోసం తన బుద్ధి, మనస్సు, శక్తి, ధనాన్ని వినియోగిస్తూ అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. ఓబీసీ వర్గాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బిజేపి నాయకులు పాల్గొన్నారు...

## ఉపాధి హామీ మేట్లకు శిక్షణ కార్యక్రమం...



**బెజ్జూర్ 11 నవంబర్ (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని రైతు వేదికలో బివిజి రాంజీ పథకంపై ఉపాధి హామీ మేట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన మేట్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు పనుల నిర్వహణ, పని కొలతలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై మేట్లకు వివరంగా అవగాహన కల్పించారు. బివిజి రాంజీ ఏపీవో మురళి, ఈసీ నాగేష్ పాల్గొని శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బివిజి రాంజీ పథకం ద్వారా గ్రామాల్లో ఉపాధి కల్పించడంతో పాటు తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, నీటి సంరక్షణ వంటి స్థానిక అవసరాలకు సంబంధించిన పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మేట్లు పనుల నిర్వహణలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని, పని కొలతలను సక్రమంగా నమోదు చేయాలని, పథకం లబ్ధిదారులకు సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## గ్రామగ్రామాన తెలంగాణ రక్షణ సేన పరిచయం

**కవితక్క నాయకత్వాన్ని చూడాలని ప్రజల ఆకాంక్ష: చాపిడి సురేష్**



**ఆసిఫాబాద్, నవంబర్ 11 ప్రజా జ్యోతి** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీని గ్రామీణ ప్రజలకు పరిచయం చేయడమే లక్ష్యంగా మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా నాయకుడు చాపిడి సురేష్ తెలిపారు. బుధవారం ఆసిఫాబాద్ మండలంలోని బురుగూడ, రాహపెల్లి, చిలాటిగూడ, ఈధులవాడ గ్రామాల్లో పర్యటించి పార్టీ విధానాలు, లక్ష్యాలను ప్రజలకు వివరించినట్లు పేర్కొన్నారు.కొత్తగా ఏర్పాటైన తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆశయాలు, అధినేత్రి కవితక్క ప్రకటించిన ఐదు ఉచిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. గతంలో టీడీపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనను చూశామని, ఈసారి కవితక్క నాయకత్వంలో ప్రభుత్వం ఎలా ఉంటుందో చూడాలని పలువురు ఆసక్తి చూపుతున్నట్లు వివరించారు. మహిళా ముఖ్యమంత్రి నాయకత్వాన్ని చూడాలనే ఆకాంక్షను గ్రామస్థులు వ్యక్తం చేస్తున్నారని చాపిడి సురేష్ తెలిపారు.

# విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయం

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





**మంచిర్యాల, 11, నవంబర్ (ప్రజాజ్యోతి):** భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో విద్యారంగ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ విద్యా దినోత్సవ వేడుకలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, అధికారులతో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ విద్యారంగ అభివృద్ధికి పునాదులు వేసిన మహనీయులలో ఒకరని, స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశారని తెలిపారు. దేశంలోని ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలని, పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో అనేక విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఉన్నత విద్య, సాంకేతిక విద్య, పరిశోధన రంగాల అభివృద్ధికి ఆజాద్ చేసిన కృషి దేశ ప్రగతికి ఎంతో దోహదపడిందని తెలిపారు. విద్య అనేది కేవలం ఉద్యోగం పొందేందుకు మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక సమానత్వానికి, దేశాభివృద్ధికి ప్రధాన సాధనమని ఆజాద్ భావించారని తెలిపారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యతనిస్తూ, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో పరిస్థితుల్లో వ్యాపారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలి

**ప్రజలకు అందుబాటు ధరల్లో బియ్యం విక్రయించాలి..**

**వ్యాపారులకు కలెక్టర్ కుమార్ దీపక్ సూచన**



**మంచిర్యాల, 11, నవంబర్ (ప్రజాజ్యోతి):** ఎల్‌నినో ప్రభావంతో మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలకు అందుబాటు ధర ల్లో బియ్యం విక్రయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. బియ్యం ధరల విషయంలో వ్యాపారులు, ట్రేడర్లు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సహకరించాలని కోరారు. భీమారం మండల కేంద్రంలో సమత రైస్ డిపో ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసీల్దార్ సదానందంతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో బియ్యం ధరలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, తనిఖీలకు వచ్చే అధికారుల బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని సూచించారు. భీమారం విక్రయ కేంద్రంలో 26 కిలోల బరువున్న బీపీటీ కొత్త బియ్యం బ్యాగ్ రూ.1,352, బీపీటీ స్టీమ్ బియ్యం రూ.1,482, బీపీటీ పాత బియ్యం రూ.1,638, హెచ్ఎంటీ పాత బియ్యం రూ.1,950, జేఎస్ఆర్ పాత బియ్యం రూ.1,976 చొప్పున విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు. సవరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిన ఆజాద్

## విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యం



**ఆసిఫాబాద్ నవంబర్ 11 ప్రజా జ్యోతి** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త, దేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి, భారతరత్న పురస్కార గ్రహీత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను బుధవారం వాంకిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సెల్వట్కార్ పెంటు, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ అజీమోద్దీన్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో మహాత్మాగాంధీతో కలిసి పనిచేస్తూ దేశ స్వేచ్ఛ కోసం తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తుచేశారు. ప్రజల్లో జాతీయ భావాన్ని, స్వాతంత్ర్య కాంక్షను పెంపొందించేందుకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం అనంతరం దేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి విద్యారంగ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ విద్య అందించాలనే లక్ష్యంతో ఉన్నత, సాంకేతిక విద్యతో పాటు పరిశోధన రంగాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. విద్య ద్వారానే వ్యక్తి, సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయని ఆయన విశ్వసించారని పేర్కొన్నారు. మతసామరస్యం, జాతీయ సమైక్యత, సోదరభావం, సమానత్వం వంటి విలువలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొడప మారుతి, పట్టణ అధ్యక్షుడు కమలేష్ (బంటి), ఖాజా మైనుద్దీన్, హంసరాజ్, చందాఫాషా, పోర్ల శంకర్, గణేష్, అస్పక్, ప్రభాకర్, గుండయ్య, ధర్మ, శివాజీ, పాషాతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మశాలి భవన నిర్మాణానికి రూ.5 కోట్లు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**జిల్లా, మండల కేంద్రాల్లోనూ పద్మశాలీల ఆత్మగౌరవ భవనాలకు స్థలాలు, నిధులు కేటాయించాలి**

**జీవో నంబర్ 14ను రద్దు చేయాలి.. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు**



**మంచిర్యాల, 11, నవంబర్ (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని కోకాపేటలో రాష్ట్ర పద్మశాలి సంఘానికి 2018 సంవత్సరంలో 2.5 ఎకరాల భూమిని కేటాయించగా, తాజాగా పద్మశాలి భవన నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచిర్యాల జిల్లా భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన పద్మశాలి సంఘం సమావేశంలో హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని 29 జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లోనూ పద్మశాలీల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలు కేటాయించి, భవన నిర్మాణాలకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సమావేశం ద్వారా కోరారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్ 14ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలకు, ముఖ్యంగా పద్మశాలీలకు సంబంధించిన ఆత్మగౌరవ భవనాలపై ప్రభుత్వ పెత్తనం ఉండేలా ఈ జీవో ఉందని పేర్కొంటూ, దానిని రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నియమించే వివిధ కార్పొరేషన్ల చైర్మన్, డైరెక్టర్ పదవుల్లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 శాతం జనాభా కలిగిన పద్మశాలీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. పద్మశాలీలు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలని, రాజకీయాలకు అతీతంగా సంఘటితమై తమ హక్కులను సాధించుకోవాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా “జై పద్మశాలి.. జై బీసీ.. జై మార్కండేయ.. పద్మశాలీలారా రాజకీయాలకు అతీతంగా ఏకం కండి” అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, బీసీ సంఘాల నాయకుడు గజ్జెల్లి వెంకటయ్యతో పాటు జంజీరాల నారాయణ, అశోక్, వేముల చిప్ప రామస్వామి, ఆడిచర్ల రాజేశం, పరిష శ్రీనివాస్, రాందాస్, బొద్దున బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు కి స్వా గతం పలికిన మాజీ ఎంపీ సోయం బాపూరావు



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఐటీ టవర్‌ను ప్రారంభించేందుకు ఆదిలాబాద్ కు వచ్చిన తెలంగాణ ఐటీ శాఖా మం త్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి మాజీ ఎంపీ, మాజీ ఎమ్మె ల్లే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు ఘన స్వాగతం పలికారు. బుధవారం స్థాని క ఎరోడ్రోమ్ హెలీప్యాడ్ వద్ద మంత్రి కి పుష్పగుచ్ఛమందించి స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు

## ఇచ్చోడలో ఘనంగా మౌలా నా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**ఇచ్చోడ, నవంబర్ 11, (ప్రజా జ్యోతి)**ఇచ్చోడ మండల కేంద్రంలో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు, భారతరత్న మౌ లానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ వేడు కలకు బోథ్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడే గజేం దర్ మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి న గొప్ప నాయకుడని, స్వా తంత్ర్యం అనంతరం దేశ వి ద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. విద్య ద్వారా నే సమాజంలోసమానత్వం, అభివృద్ధి సాధ్యమవుతుం దని నమ్మిన గొప్ప దార్శని కుడని అన్నారు. దేశ ఐక్య త, మతసా మరస్యం, సోదరభావం కోసం ఆయన చేసి న సేవలు చిరస్మరణీ యమ ని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యకు ప్రాధాన్యతనిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాము లు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల పార్టీ అధ్యక్షుడు కళ్యెం నారాయణ రెడ్డి,బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,మాజీ రాష్ట్ర నెట్ క్యాప్ డైరెక్టర్ చిలుకూరి భూమయ్య, జిల్లా మైనారిటీ వైస్ చైర్మన్ ముస్తఫా, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫరూ ఖ్, జిల్లా కార్యదర్శి అబ్దుల్ రషీద్, మాజీ బోథ్ అసెంబ్లీ అధికార ప్రతినిధి యండి స ద్దాం,మండల మైనారిటీ చైర్మెన ఇక్బాల్,బోథ్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ అబుద్, మండల ఏఐటియుసి అధ్యక్షుడు మునేశ్వర్ కోటే ష్, మండల ఉపాధ్యక్షులు చోలే ప్రభాకర్,ఇచ్చోడ మాజీ ఎం పీటీసీ జాహిద్ మొహియు ద్దీన్, మాజీ సర్పంచ్ షబ్బీర్, ఇచ్చోడ మాజీ ఉప సర్పంచ్ షేక్ మెహబూబ్, ఇచ్చోడ మండల ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి బొజ్జ రవి, సీనియర్ నాయకులు షఫీ అహ్మద్,మజీద్ ఖాన్, యువనాయకులు ప్రవీణ్ పాటిల్, శరత్, షేక్ జాకీర్, హుస్సేన్ ఖాన్, షేక్ మజార్, షేక్ మహబూబ్,కిషన్ తదితరులు ఉన్నారు.

# డాక్టర్ జనక్ ప్రసాద్ కృషితో 1,135 మంది సింగరేణి కార్మికుల క్రమబద్ధీకరణ

## కార్మికుల ఉద్యోగ భద్రతకు మరో ముందడుగు

## శ్రీరాంపూర్ బ్రాంచ్ సీనియర్ ఉపాధ్యక్షుడు, కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు

**మంచిర్యాల, 11, నవంబర్ (ప్రజాజ్యోతి):**సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం ఐఎన్టియుసి (ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ చేస్తున్న నిరంతర కృషి, పోరాటం ఫలించిందని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో బదిలీ కార్మికులుగా, జనరల్ అసిస్టెంట్ ట్రైనీలుగా పనిచేస్తున్న సుమారు 1,135 మంది కార్మికులను జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరించేందుకు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని ఐఎన్టియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ సీనియర్ ఉపాధ్యక్షుడు, కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు బుధవారం హర్షం వ్యక్తం చేశారు . సింగరేణి కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వారి ఉద్యోగ భద్రత, భవిష్యత్తు కోసం డాక్టర్ బి. జనక్ ప్రసాద్ యాజమాన్యం, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఈ క్రమబద్ధీకరణ నిర్ణయం 1,135 మంది కార్మికులతో పాటు వారి కుటుంబాలకు ఎంతో భరోసా కల్పిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మిక సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రతకు ప్రభుత్వం సానుకూలంగా ముందుకు సాగుతోందని జెట్టి శంకర్ రావు తెలిపారు. సింగరేణి ఉద్యోగుల ప్రధాన డిమాండ్లలో ఒకటైన కార్మికుల సొంత ఇంటి పథకం (నెర్రూ హౌసింగ్ కాలనీలు) అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేయడం సంతోషకరమన్నారు. ఈ పథకం అమలు కోసం సింగరేణి యాజమాన్యం ఇటీవల ప్రత్యేక కమిటీని నియమించడం కూడా కీలక పరిణామమన్నారు. అదేవిధంగా జాతీయ బొగ్గు వేతన ఒప్పందం పరిధిలోని ఉద్యోగులకు కూడా సింగరేణి ఉన్నతాధికారులు, కోల్ ఇండియా సంస్థ ఉద్యోగులకు వర్తిస్తున్న తరహాలో ప్రత్యేక వేతన ప్రయోజనాలపై ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించాలని కోరారు. ఉద్యోగుల సర్వీస్ రికార్డులు, వ్యక్తిగత వివరాల్లో ఉన్న అలియాస్ పేర్లు, పేర్ల వ్యత్యాసాలకు సంబంధించిన పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కార్మికులు, ఉద్యోగుల వైద్యపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి నెలా వైద్య మండలి సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంలోని సంబంధిత మంత్రులు, బొగ్గు ప్రాంత శాసనసభ్యులు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సంబంధిత శాఖల మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు కార్మిక సంక్షేమం పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తుండటం శుభపరిణామమన్నారు. డాక్టర్ బి. జనక్ ప్రసాద్ నిరంతర కృషి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ సహకారం, సింగరేణి యాజమాన్యం తీసుకున్న నిర్ణయం వల్ల 1,135 మంది కార్మికుల జీవితాల్లో కొత్త భరోసా ఏర్పడిందని తెలిపారు. ఈ సందర్భంగా 1,135 మంది కార్మికులను జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరించేందుకు ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యానికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, ఈ అంశంపై నిరంతరం కృషి చేసిన ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి. జనక్ ప్రసాద్‌కు కార్మికుల తరఫున జెట్టి శంకర్ రావు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రతే లక్ష్యంగా ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.



# అటవీ ప్రాంత ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

### మాజీ ఎంపీ సోయం బాపూ రావు

### వంద మంది ఆదివాసులతో కలిసి జిల్లా అటవీ శాఖాధి కారికి వినతిపత్రం

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి)** అటవీ ప్రాంతంలో ఆదివాసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరి ష్కరించాలని మాజీ ఎంపీ రాజ్గోన సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూ రావు డిమాండ్ చేశారు. ముఖ్యంగా అటవీ ప్రాంతం లో ఆదివాసి గిరిజనుల పట్ల అటవీశాఖ అధికారులు అడ్డు తగలడం పట్ల మరిన్ని సమస్యలు పేరకపోతున్నా యని పేర్కొన్నారు. ఈ మే రకు మంగళవారం సిరికొండ మండలంలో నిపలు ఆదివాసి గిరిజన గ్రామాలకు చెందిన ఆదివాసులతో కలిసి ఆదిలాబాద్ లో డిఎఫ్ఓ కు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇంది రమ్మ ఇళ్ల నిర్మాణాలు, విద్యుత్, మంచి నీటి, రోడ్డు సదుపాయాలకోసం అనుమతులు ఇవ్వాలని సోయం బాపూరావు కోరారు. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మం డలంలోని వాయిపేట్, సాత్ మోరి, లచ్ఛంపూర్, కోసు ప టేల్ గూడా తదితర ఆదివా సీ గ్రామాల్లో అనేక ఇబ్బందు లు ఉన్నయాని, గ్రామాల్లో క నీసం మౌలిక వసతులైన తాగు, సాగు నీరు అలాగే విద్యుత్, నెట్వర్క్ లేక స మస్య తీవ్రంగా ఉందని, ప్రభుత్వం మంజూరు చేసిన ప్పటికీ అటవీ శాఖ అధికారులు అడ్డుకోవడంతో ఆదివాసులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారన్నారు. సిరికొండ మండలంలోని అనేక



గ్రా మాల్లో ఇప్పటికి నెట్వర్క్ లే క ఆపద సమయంలో అం బులెన్స్ కు ఫోన్ చెయ్యా లన్న నెట్వర్క్ లేక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. గ్రా మాల్లో మంచినీటి కోసం బో ర్లు, బావులు తవ్వాలన్న అ టవీ శాఖ అధికారులు అడ్డు పడడంతో చెరువు నీరు తా గి అనేక రోగాల భారిన పడి మృత్యువాత పడుతున్నార ని, ఆదివాసులు తమ గోడు ను వెళ్లబోసుకున్నారు. ప్ర భుత్వం 100 శాతం కొలం గూడల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినప్పటికీ ఫా రెస్ట్ అధికారులు అడ్డుకోవ డంతో తమకు సొంత ఇంటి కళ నెరవేరడం లేదన్నారు. గ్రామాల్లో ఇప్పటికే ఉన్న బావుల్లోని మట్టిని సైతం తియ్యనియ్య కుండా అటవీ అధికారులు అడ్డుకోవడం సమంజసం కాదని, ఇప్పటి కైనా ఆదివాసుల సమస్యల ను గుర్తించి తాగు నీరు, విద్యుత్, నెట్వర్క్ కోసం టవర్ నిర్మాణానికి అనుముతులు ఇవ్వాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు మాధవ్ పటే ల్,మాజీ సిరికొండ మండల అధ్యక్షులు కంచం లక్ష్మన్, మార్కెట్ డైరక్టర్



చావాన్ ప్ర కాష్, లచ్చింపూర్ సర్పంచ్ కుంరం దీపక్, కుంటాగూడ సర్పంచ్ మీరబాయి యాద వ్ రావు, గుమ్మెన సర్పంచ్ కస్తూరి అర్జున్, రాజగోండ్ సేవ సమితి అధ్యక్షులు కుం రం యాదవ్ రావు, ఉప సర్పంచ్ చిక్రమ్ పరమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోయాం భారీక్ రావు, జంగు, శివాజీ, ఆదివాసీ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చరస్మరణీయం

**డిసిసి అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్**

**ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆ జాద్ 138వ జయంతి వేడు కలు**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి)** దేశానికి మౌలానా అబ్దుల్ కలాం చేసిన సేవలు చిరస్మ రణీయమని డిసీసీ అధ్యక్షు డు నరేష్ జాదవ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కా ర్యక్రమంలో ఆదిలాబాద్ జి ల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్, ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొ జ్జు పటేల్, అదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాసరెడ్డి, బోథ్ నియోజ కవర్గం ఇంచార్జ్ ఆడే గజేంద ర్, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ డీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సు జాత, మాజీ మార్కెట్ కమి టీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నా రు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ భార త స్వాతంత్ర్య పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్, తనదైన చెరగని ము ద్ర వేశారని, మహాత్మా గాం ధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి జాతీయ నాయకు ల తో కలిసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. స్వాతంత్ర్య ఉ ద్యమంలో పలుమార్లు జైలు జీవితాన్ని అనుభవించిన ప్పటికీ దేశ స్వాతంత్ర్యం కోసం తన పోరాటాన్ని కొన సాగించారని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం అనంతరం భా రతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేప ట్టి, దేశ విద్యారంగ అభివృ ద్ధికి బలమైన పునాదులు వేశారని కొనియాడారు. ము ఖ్యంగా ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలని, 14 సంవత్సరాల లోపు పిల్ల లకు ఉచిత



నిర్బంధ విద్య అందించాలని, మహిళా వి ద్య, సాంకేతిక విద్య, ఉన్న త విద్యకు ప్రాధాన్యతకల్పిం చాలని ఆయన కృషి చేశా రని తెలిపారు. దేశంలో వి ద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలి చిపోతుందని అన్నారు. మ త సామరస్యం, జాతీయ సమైక్యత, లౌకికవాదం, భిన్న త్వంలో ఏకత్వం వంటి గొప్ప విలువలకు మౌలానా ఆజాద్ ప్రతీకగా నిలిచారని, ఆయన ఆశయాలను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డాక్టర్ నరేష్ జాదవ్ పే ర్కొన్నారు. భారతదేశ వి ద్యా, సాంస్కృతిక రంగాల కు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మది నమైన నవంబర్ 11వ తేదీ నిజాతీయ విద్యా దినోత్స వంగా జరుపుకోవడం ఆయ నకు దేశం అందిస్తున్న గౌరవమని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం, దేశభక్తి, విద్యారంగానికి ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయ క మని, ఆయన ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల ప్పుడూ కృషి చేస్తుందని డా క్టర్ నరేష్ జాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ విభాగ వైస్ ప్రెసిడెంట్ దుర్గం శేఖర్, అదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, అదిలాబాద్ జిల్లా ఎస్సి విభాగం అధ్యక్షులు పరమేశ్వర్, రాష్ట్ర ఎస్టీ విభాగ ఉపాధ్యక్షులు సేద్మకి



ఆనంద్‌రావు, ఆదిలాబాద్ జిల్లా ఫ్రంటల్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ దేరా కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆఫీసు ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార్, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు దేవు తాడే మంగేష్, ఆదిలాబాద్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మోతి రామ్, ఆదిలాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రె స్ అసెంబ్లీ ప్రెసిడెంట్ నాహీద్, కలీం, శ్రీలేఖ ఆదివాసి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెట రీలు సెక్రెటరీలు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగ నాయ కులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వార్డు ప్రెసిడెంట్లు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కరువు పరిస్థితుల్లో రైతు కుటుంబాలను వేధించడం సరికాదు

**డీసీసీబీ బ్యాంకు అధికారు ల వైఖరి మార్చుకోవాలి**

**రైతులను ప్రభుత్వం ఆదు కోవాలి**

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11, (ప్రజా జ్యోతి)** కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న ఆదిలాబాద్ జి ల్లా రైతాంగాన్ని డీసీసీబీ బ్యాంకు అధికారులు రుణాల వసూళ్ల పేరుతో ఇబ్బం దులకు గురిచేయడం సమం జసం కాదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రైతు లు తీవ్రంగా నష్టపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్న తరుణంలో, బ్యాంకు అధికారులు రైతు కుటుంబాల ఇళ్లకు వెళ్లి రుణ బకాయి లు చెల్లించాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. బ్యాంకు అధికారులు తమ వైఖరిని మార్చుకోవాలని హెచ్చరించారు.బుధవారం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో జిల్లా రైతాంగం పంటలను పూర్తిగా నష్టపోయి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కరువు ప్రాంతంగా ప్రక టించినప్పటికీ ఇప్పటివరకు రైతు కుటుంబాలకు ఎలాంటి నష్టపరిహారం అందించక పోవడం విచారకరమన్నారు. ఇలాంటి విపత్కర పరి స్థితుల్లో రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం, బ్యాంకుల ద్వారా రుణాల వసూళ్లకు ఒత్తిడి చేయించ డం తగదన్నారు. ఒకవైపు డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క బ్యాంకు అధికారులతో చర్చలు జరుపుతుండగా, మరోవైపు రైతులను రుణబకాయిలు చెల్లించాలంటూ వేధించడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.గత కేసీఆర్ ప్రభుత్వ హయాం లో మహారాష్ట్ర రైతులు సైతం తెలంగాణలో పత్తి విక్రయించుకునే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. కానీ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల కారణంగా విదేశాల నుంచి పత్తి దిగుమతులు పెరిగి తె లంగాణ రైతులు తీవ్రంగాన ష్టపోతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. పత్తి,సోయా పంటలకు ఎకరాకు రూ.25 వేల చొప్పున, ఇతర పంటలకు రూ.20 వేల చొప్పున నష్టపరిహారం అందిస్తామని ప్రకటించి, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా చెల్లిం చలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అందించిన రూ.10 వేల పంట నష్టపరి హారాన్ని విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం, అంతకంటే ఎక్కువ పరి హారం ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. జిల్లా పర్యటనకు వస్తున్న మంత్రి శ్రీధర్



బాబు దృష్టికి బీ ఆర్ ఎస్ పార్టీ తరఫున రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకెళ్లామని తెలిపారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు రాజకీయ చర్చలకే పరి మితం కాకుండా రైతుల సమస్యలపై ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జర పాలని సూచించారు. జిల్లా రైతాంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉంటే వారికి అండగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులు రాజకీయాల్లో మునిగి తేలడం వారి చిత్తశుద్ధిని ప్రశ్ని స్తోందని జోగు రామన్న విమర్శించా రు.ఈ సమావేశంలో యూనిస్ అక్బని, గంగా రెడ్డి, దేవన్న, సేవ్వా జగదీ ష్, బట్టు సతీష్, కొమురా రాజు, అప్కామ్ గంగయ్య, దయానంద్, కడప తిరుపతి, దివిటి రాజు, లింగారెడ్డి త దితరులు పాల్గొన్నారు.

# భగవాన్ బిర్సాముండా151 వ, జయంతిని ఘనంగా నిర్వహించాలి

## ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

## తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి)** భగవాన్ బిర్సా ముండా 151వ జయంతిని ఘనంగా నిర్వహించాలని తుడుం దె బ్బ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్ కోరారు. బుదవారం స్థానిక ఆదివాసులతో సమావేశమైన సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ భార తదేశ ఆదివాసీ విప్లవ వీరు డు జల్, జంగల్, జమీన్, స్వయం పరిపాలన కోసం పోరాడిన అడవి బిడ్డ స్వ తంత్ర సమరయోధుడు, ఆదివాసీ హక్కుల పోరాటాని కి స్ఫూర్తిప్రదాత భగవాన్ బిర్సా ముండా 151,వ జయం తిని ఈనెల 15,న దేశవ్యా ప్తంగా ఆదివాసిలు ఘనంగా నిర్వహించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణే ష్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, 1875 నవంబర్ 15న జన్మించిన బిర్సా ముండా బ్రిటిష్ పాలకుల దోపిడీకి, ఆదివాసీల భూముల ఆక్ర మణకు, అటవీ హక్కుల ని రాకరణకు వ్యతిరేకంగా ప్రజ లను చైతన్యపరిచి చారిత్రా త్మకమైన ఉల్గులాన్ ఉద్య మానికి నాయకత్వం వహిం చారని తెలిపారు. ఆది వా సీల జల్, జంగల్, జమీన్ హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానీ యుడు బిర్సా ముండా అని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.నేటికీ దేశవ్యాప్తంగా ఆదివాసీలు భూమి హక్కులు, అటవీ హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు వంటి కనీస మౌలిక సదు పాయాల కోసం పోరాటం చేయాల్సిన దౌర్భాగ్య పరి స్థితి ఉందన్నారు. ప్రభు త్వాలు ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సమర్థవం తంగా అమలు చేయాలని, అటవీ హక్కుల చట్టం--2006ను



పకడ్బందీగా అమలు చేసి అర్హు లైన ఆదివాసీ కుటుంబాల కు పోడు భూముల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో రాజ్యాంగ నిబంధనలను అమలు చేయాలని, పెసా చట్టం ప్రకారం గ్రామసభలకు అధికారాలు కల్పించాలని, ఆదివాసీ ల భూములు అన్యాక్రాంతం కాకుండా కఠిన చర్యలు తీ సుకోవాలని కోరారు. ఆది వాసీ భాషలు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్య వహారాలను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పే ర్కొన్నారు. ఆదివాసీ యువ త విద్యావంతులై, తమ హక్కుల పట్ల అవగాహన పెం పొందించుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కా వాలని పిలుపునిచ్చారు.బిర్సా ముండా జయంతిని కేవలం ఉత్స వంగా కాకుండా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టే దినంగా జరు పుకోవాలని, ఆదివాసీ సమాజమంతా ఐక్యంగా ఉండి తమ హక్కులు, ఆత్మగౌరవం, అస్తిత్వ పరిరక్షణ కోసం శాంతియుతంగా, ప్రజా స్వామ్యబద్ధంగా పోరాడాల ని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ పిలు పునిచ్చారు. ఈ సమావేశంలో గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులుతో పాటు, వెట్టి మనోజ్ రాష్ట్ర సం యుక్త కార్యదర్శి,అర్మా శే షారావు రాష్ట్ర కార్యదర్శి, గోడం రేణుక మహిళా సం ఘం రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి,ఉయిక ఇందిరా మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి సోయం లలిత మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు, గేడం విష్ణు జిల్లా ప్రధాన కార్యదర్శి,ఆత్రం గణపతి డివిజన్ అధ్యక్షుడు,వెడ్మ ముకుందరావు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ గ్రామంలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్

**90 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 2 కార్లు తనిఖీ**

**85 ఈ-చలాన్ కేసుల్లో రూ. 16,570/- జరిమానా చెల్లిం పు**

**రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని వాహనదారు లకు సూచన**

**గంజాయి, మాదకద్రవ్యాలు, గుడుంబా, అసాంఘిక కా ర్యకలాపాలకు దూరంగా ఉండాలి**

**ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ ఇన్స్ పెక్టర్ వి. ప్రవీణ్ కుమార్**

**ఇచ్చోడ, నవంబర్ 11, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలం నర్సా పూర్ గ్రామంలో ఇచ్చోడ పోలీసుల ఆధ్వర్యంలో క మ్యూనిటీ కాంటాక్ట్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గ్రా మంలో ఉదయం 5 గంటల నుండి విస్తృతంగా తనిఖీ లు చేపట్టారు. తనిఖీల్లో భా గంగా సరైన ధ్రువపత్రాలు లే ని 90 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 2 కార్లను తనిఖీ చేసి వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవ గాహన కల్పించారు. వాహ నాల ఈ-చలాన్లను పరిశీ లించగా 85 కేసులకు సం బంధించి రూ.16,570/- జ రిమానాలను వాహనదారు లు చెల్లించారు. వాహన దా రులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధ నలు పాటించాలని పోలీసు లు సూచించారు. వాహనా లకు సంబంధించినపత్రాలు, నంబర్ ప్లేట్లు సక్రమంగా ఉం డేలా చూసుకోవాలని తెలి పారు.అదేవిధంగా యువత గంజాయి, ఇతర



మాదక ద్ర వ్యాలు, గుడుంబా వంటి ని షేధిత పదార్థాలకు దూరం గా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ వద్దని సూచించారు. గ్రామంలో ఎలాంటి అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యక లాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోఎస్ఐ విష్ణుప్ర కాష్, పోలీస్ సిబ్బంది పా ల్గొన్నారు.

# లక్ష్మీపూర్ గ్రామంలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్

**81 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, 2 ట్రాక్టర్ల తాత్కాలి కంగా స్వాధీనం**

**పత్రాలు లేని 6 వాహనాలు పోలీస్ స్టేషన్‌కు తరలింపు**

**బెల్ట్ షాపులో 70 మద్యం బాటిళ్లు స్వాధీనం**

**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి జైనథ్ సీఐ జి. శ్రవణ్**

**అసాంఘిక కార్యకలాపాల కు దూరంగా ఉండాలి**



**జైనథ్, నవంబర్ 11,(ప్రజా జ్యోతి)** జైనథ్ పోలీస్ స్టేషన్ పరిధి లోని లక్ష్మీపూర్ గ్రామంలో జైనథ్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విస్తృతంగా ఉదయం 5 గంటల నుండి తనిఖీలు చేప ట్టారు. తనిఖీల్లో భాగంగా 81 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, 2 ట్రాక్టర్లను తనిఖీ చేశారు. సరైన వాహన పత్రాలు లేని 6 వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి, తదుపరి చర్యలు చేపట్టారు. అదే విధంగా గ్రామంలోని బెల్ట్ షాపులో 70 మద్యం బాటి ళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్ప నిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని పోలీసులు సూచించారు. గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జైనథ్ ఎస్ఐ పి. గౌతమ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు సురక్షిత తాగు నీరు అందించాలి

**రోజువారి అవసరాలకు సరిపడా నీటిని నిరంతరం సరఫరా చేయాలని ఆదేశం**

**బాసర ట్రిపుల్ ఐటి లో నీటి సమస్యలపై విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి**

**కలుషిత నేటి సరఫరాకు కారణాలు గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలి**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**బాసర నవంబర్ 11 (ప్రజా జ్యోతి)**బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు నిరంతరం పరిశుభ్రమైన,సురక్షితమైన తాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం బాసర ఐఐఐటీ (ఆర్జీయూకేటీ)లో విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, క్యాంపస్‌లో నీటి సరఫరా సమస్యలు, ఇతర ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తాగునీటి నాణ్యతను పరీక్షించి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే విద్యార్థులకు అందించాలని సూచించారు. నీరు ఎక్కడ కలుషితమవుతుందో గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, తాగునీటితో పాటు రోజువారీ అవసరాలకు సరిపడా నీటిని నిరంతరం సరఫరా చేయాలని ఆదేశించారు. విద్యార్థులు తమ సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటీ ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళి దర్శన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో ఐటీ అభివృ ద్ధికి మరో టవర్ మంజూరు చేయాలి

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి)** అన్ని రంగల్లో వెనుక బడి ఉన్న ఆదిలాబాద్ జిల్లా అ భివృద్ధికి ఐటి రంగం లోఅభి వృద్ధి చెందేదుకు ఆదిలాబాద్ లో మరో ఐటి టవర్ మం జూరు చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. ఆదిలాబాద్‌లో నూతనంగా నిర్మించిన ఐటీ టవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి తో కలిసి ఆదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఆదిలాబాద్‌లో ఐటీ రంగానికి మంచి అవ కాశాలు ఉన్నాయని, ప్రస్తుతం ఉన్న ఐటీ టవర్ పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నందున, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా మరో అదనపు ఐటీ టవర్‌ను మంజూ రు చేయాలని మంత్రిని కోరారు.ఆదిలాబాద్‌లో స్థానికయువ పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు ఐటీ కంపెనీలను స్థాపిం చేలా ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఆది లాబాద్ ఆర్థిక అభివృద్ధికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు.పొరుగున ఉన్న మహారాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదా రులకు భారీగా సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందిస్తుండటంతో ఆదిలాబాద్ ప్రాంతానికి చెందిన పత్తి ఆధారిత పరిశ్రమలు సై తం మహారాష్ట్రకు తరలి పోతున్నాయని ఎమ్మెల్యే ప్రస్తా వించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కూడా ఆదిలాబాద్‌కు ప్రత్యే క పారి శ్రామిక రాయితీలుప్రకటించి, పెట్టుబడులను ఆకర్షించే లా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదిలాబాద్ ప్రాంత విద్యార్థు లకు ఉన్నత సాంకేతిక విద్య అందుబాటులోకి తీసుకురావడానికి ఆదిలాబాద్‌లో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేయడానికి ప్రభు త్వం సానుకూలంగా స్పందించాలని కోరారు.

## మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ కు కంది శ్రీనివాస రెడ్డి ఘన నివాళి



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి)** స్వాతంత్ర్య సమరయోధుడిగా, దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ దేశానికి ఎన్నో సేవలందించారని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి కొనియాడారు. బుధవారం పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన అబుల్ కలాం ఆజాద్ 138 వ జయంతి వేడుకలలో ఆయన పార్టీ శ్రేణలతో కలిసి పాల్గొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి,దేశ విద్యారంగ అభివృద్ధికి బలమైనపు నాదులు వేశారని అన్నారు. అందరికీ విద్య అందుబాటులో ఉండాలని, విద్యారంగా నికి విశేష ప్రాధాన్యత కల్పించడానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు దేశంలో విద్యా వ్యవస్థను బలో పేతం చేయడంలో ఆయన చూపి న చొరవ చిరస్మరణీయమని అన్నారు. మత సామరస్యం, జాతీయ సమైక్యత, లౌకికవాదం, భిన్నత్వంలో ఏకత్వం వంటి గొప్ప విలువలకు ప్రతీకగా నిలిచిన ఆయన ఆశయాలకు అనుగు ణంగా నడుచు కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్, ఆత్మకమిటీ చైర్మన్ గిమ్మ సంతో ష్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్,మై నారిటీ సెల్ చైర్మన్ షాహిద్ అలీ, మంచికట్ల ఆశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ లో ఐటి మంత్రి కి ఘన స్వాగతం



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి)** ఐటీ టవర్ ప్రారంభోత్స వానికి ఆదిలాబాద్ చేరుకున్న మంత్రి శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం పలికారు. ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలో ఐటీ టవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం ఆదిలాబాద్‌కు చేరుకున్నారు.ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఎస్. రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ప్రజా ప్రతి నిధులు, నాయకు లు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు.

**కంది శ్రీనివాస్ రెడ్డి**

**మంత్రి కి స్వాగతం పలికిన కంది శ్రీనివాస రెడ్డి**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఐటీ టవర్ ను ప్రారంభించేందు కు ఆదిలాబాద్‌కు వచ్చిన తెలంగాణ ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఘనస్వా గతం పలికారు.బుధవారం స్థానిక ఎరోడ్రోమ్ వద్ద మంత్రి కి పుష్పగుచ్ఛమందించి స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

# ఎల్ నినో ప్రభావ తీవ్రతతో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకి ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలి

రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడుసంగెపు బొర్రన్న

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి)** ఎల్ నినో ప్రభావం వల్ల పంటలు దిగుబడి రాక అప్పులు బారమై ఆత్మ హత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు. బుదవారం బేలా మండలంలోని సిర్సన్న గ్రామానికి చెందిన ఉరడే అవినాష్ అనే రైతు, పాటన్ గ్రామానికి చెందిన తిప్పరెడ్డి లస్మారెడ్డి అనే రైతులు గత కొన్ని రోజుల క్రితం మానసిక వేదనకు గురై వారు సాగుచేస్తున్న కౌలి కి తీసుకున్న పంట భూమిలోనే పురుగుల మందు తా గి ఆత్మహత్మ చేసుకున్న కుటుంబాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తో పాటు గ్రామ సర్పంచ్ సురేష్ రెడ్డి తో కలిసి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలని కలిసి పరామర్శించారు. వ్యవసాయానికి చేసిన పంట పెట్టుబడి, దిగుబడులపై అధ్యా యనం చేస్తూ, ఆర్థిక స్థితి గతులపై కుటుంబ సభ్యుల నుండి సమాచారం తీసు కుంటూ, వారు కౌలుకి తీ సుకొని వ్యవసాయం చేస్తు న్న సందర్భంలో ఈ ఏడాది లోఎల్ నినో ప్రభావ తీవ్రత ఎక్కువగా ఉండడం మూలంగా వారు సాగుచేస్తున్న పంట భూమిలో సొయాబిన్,పత్తిపంట పండిస్తున్న క్రమంలో పంటలకు అయినా ఖర్చులకి ఆశించినంత పంట దిగుబడి రాక ,వారి కుటుంబ సభ్యుల ద్వారా సమాచారాన్ని అడిగి తెలు సుకున్నారు. వాస్తవంగా గత సంవత్సరం అతి భారీ వర్షాల వలన పంట చేతికి రాక ఈ ఏడాదిలో అత్యల్ప, వర్షపాతం ఉండడంతో పంటాంత ఎదుగకుండా, మరొక పక్క ప్రకృతి విపత్తుల ద్వారా పంటలకి అదిక అత్యల్ప వర్షపాతలు నమో దు కావడంతో తాము సాగు చేసిన పంట భూమిలో ఆ శించినంత పంట దిగుబడి రానందున చేసిన అప్పులు ఎలా తీర్చాలో మన స్థాపా నికి గురై ఆత్మ హత్య చేసు కున్నారని తెలిపారు. గత ఖరీఫ్ లో ఆశించినంత పంట



దిగుబడి రానందున ఈ ఏడాదిలో పంట ఎదుగుదల లేకపోవడంతో మనోవేదనకు గురై పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ కుటుంబాలకి మానవతా హృదయంతో రాష్ట్ర ప్రభు త్వం ప్రకటించిన జిఓ నంబర్ 194 ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరిహారంతో పాటు ఈ కుటుంబాలకి ఆర్థిక భరోసా కల్పించే విదంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని అయన అన్నారు.కుటుంబ యజ మానురాలికి నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాల ని, వీరి పిల్లలకు ఉన్నత, ఉ చిత విద్య, వైద్య సదుపా యాలు అందించే విదంగా రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని కోరారు.గ్రామీణ ప్రాంతాలల్లో వ్యవసాయశాఖ, రెవెన్యూ సిబ్బంది కలిసి రై తు ఆత్మహత్యలు జరుగ కుండా గ్రామ గ్రామాన అవ గాహనా సదస్సులు నిర్వ హించాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకి ఆర్థిక భరోసా కల్పించే విదంగా చిరు ధాన్యలపై, ఆకు కూరగాయలు, కోళ్ల పెంపకం, పాడి గేదెల,మేకల పెంపకమును ప్రోత్సహించే విదంగా, నెలసరి ఆదాయం 15,000 రూపా యలు ఉండే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని సంగెపు బొర్రన్న కోరారు. ఇందులో రైతులు సురేష్ రెడ్డి, ఆనంద్ రావ్ రూపేష్ తదితరులు పా ల్గొన్నారు.

# నూతన కార్మిక చట్టాలపై సింగరేణి అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

బెల్లంపల్లి రీజియన్ అధికారులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ ముగింపు

**మంచిర్యాల, 11, నవంబర్ (ప్రజాజ్యోతి):**నూతన కార్మిక చట్టాల పట్ల సింగరేణి అధికారులు ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన నాలుగు కార్మిక చట్టాలపై అధికారులు సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలని, మారుతున్న చట్టాలు, వాటి అమలు విధానాలపై అవగాహనతో విధులు నిర్వహించాలన్నారు .సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రీజియన్ అధికారులకు నూతన కార్మిక చట్టాలపై నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం తో ముగిసింది. శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి అతిథి గృహంలోని సమావేశ మందిరంలో సోమవారం నుంచి బుధవారం వరకు ప్రముఖ న్యాయ నిపుణులు పార్వతీశం ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగింది. ఈ శిక్షణలో శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి, ఎస్టీపీపీ ప్రాంతాలకు చెందిన వ్యక్తిగత విభాగం, గనుల విభాగం, ఇంజినీరింగ్, న్యాయ, ఆర్థిక తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు నూతన కార్మిక చట్టాలు, వాటి నిబంధనలు, కంపెనీలు, పారిశ్రామిక సంస్థలపై వాటి ప్రభావాలు, చట్టాల అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివిధ ఉదాహరణలతో న్యాయ నిపుణులు పార్వతీశం వివరించారు. శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ నూతన కార్మిక చట్టాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంస్థలో కార్మిక సంబంధిత




వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు నూతన చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని తెలిపారు. బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పాల్గొని, మూడు రోజుల పాటు అధికారులకు నూతన కార్మిక చట్టాలపై సమగ్ర శిక్షణ అందించిన న్యాయ నిపుణులు పార్వతీశంను శాలువాతో సత్కరించారు. సింగరేణి యాజమాన్యం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని అధికారులు సద్వినియోగం చేసుకుని నూతన కార్మిక చట్టాలపై తగిన అవగాహన పొందారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారి బి. కృష్ణ ప్రసాద్, ఏరియా భద్రతాధికారి సత్యనారాయణ, బెల్లంపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారి స్వామిరాజు, బెల్లంపల్లి ఏరియా ఇంజినీర్ వీరన్న, మందమర్రి ఏరియా సహాయ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, ఎస్టీపీపీ వ్యక్తిగత విభాగం అధిపతి ఎస్.వి. రాజేశ్వరరావు, వివిధ గనుల మేనేజర్లు, ఇంజినీర్లు, వ్యక్తిగత విభాగం, న్యాయ విభాగం తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## భరోసా తో రాష్ట్రస్థాయిలో మెరిసిన మండల దర్శకుడు

షార్ట్ ఫిల్మ్ పోటీల్లో తృతీయ స్థానం

నాగరాజుకు సీపీ చేతుల మీదుగా సన్మానం



**జైపూర్ నవంబర్ 11 ప్రజా జ్యోతి** జైపూర్ మండలం నర్వ గ్రామానికి చెందిన పొట్టాల నాగరాజు దర్శకత్వ ప్రతిభకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించింది. తెలంగాణ పోలీస్ శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ షార్ట్ ఫిల్మ్ పోటీల్లో ఆయన రూపొందించిన భరోసా చిత్రం తృతీయ స్థానాన్ని సాధించింది. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా నిర్వహించిన ఈ పోటీల్లో రామగుండం పోలీస్ కమిషనరేట్ నుంచి ఈ చిత్రాన్ని ఎంపిక చేసి పంపించారు.ఈ విజయంపై రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హర్షం వ్యక్తం చేశారు. బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో నాగరాజును శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలకు అందించే సేవలు, భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా చిత్రాలు రూపొందించడం అభినందనీయమన్నారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు, గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలను చైతన్యపరిచేలా షార్ట్ ఫిల్మ్‌లు నిర్మించాలని సూచించారు. వినోదంతో పాటు సామాజిక సందేశం అందించే చిత్రాలకు మంచి ఆదరణ ఉంటుందని పేర్కొన్నారు.స్థానికంగా ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం జైపూర్ మండలానికి గర్వకారణంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఎన్ఐబీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగా చేయూత పెన్షన్ల సర్వే



**సోనాల, నవంబర్ 11 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండల వ్యాప్తంగా పింఛన్ల సర్వే ప్రక్రియ అత్యంత ముమ్మరంగా సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేలా మరియు అనర్హులను ఏరివేసే లక్ష్యంతో ప్రభుత్వం ఈ సర్వేను చేపట్టింది. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు మరియు పంచాయతీ కార్యదర్శులు, ఇంటింటా తిరిగి సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈరోజు ఘన్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఎంపీడీవో రత్నాకర్ రావు ఇంటింటా తిరిగి సర్వే నిర్వహించారు.

# అత్యున్నత శిఖరాలను విద్య తోనే అధిరోహించాలి

## --జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

## --జి.ఓ. నం. 58, 59 దరఖాస్తుల క్షేత్రస్థాయిలో పరిశీలించాలి.

## -- పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వేగవంతం చేయాలి.

**లక్షెట్టిపేట నవంబర్ 11,(ప్రజాజ్యోతి):** విద్యతోనే వ్యక్తి జీవితంలో సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర సాధనతో తమ లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేటలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల వార్షిక క్రీడా దినోత్సవ కార్యక్రమానికి ఆర్.సి.ఓ. శ్రీధర్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల ప్రధానమంత్రి శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల, బాలుర జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్యా రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, ప్రభుత్వ, గురుకుల పాఠశాలలలో మెరుగైన వసతుల కల్పనకు, విద్యా ప్రమాణాల పెంపుదల, విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధమిక ఇస్తుందని తెలిపారు. జిల్లాలో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, ఒక్కో పాఠశాలను సుమారు 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించడం జరుగుతుందని, ఈ పాఠశాలలలో ఒక్కొక్కటిలో సుమారు 2 వేల 600 మంది చొప్పున మొత్తం 7 వేల 800 మంది విద్యార్థులకు వసతి కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం తాత్కాలిక భవనాలలో, అద్దె భవనాలలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలకు నూతన భవనాల కేటాయింపులో ప్రాధాన్యతనిచ్చి, విద్యార్థులకు మెరుగైన తరగతి గదులు, వసతి గృహాలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విద్యార్థులు తమ జీవితంలో విద్య ప్రాధాన్యతను గుర్తించాలని, ఆర్థికంగా ఎదగడానికి మూలధనం, భూమి వంటి ఆస్తులు ఒక మార్గమైతే, సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విద్యే అత్యంత శక్తివంతమైన సాధనమని తెలిపారు. విద్య ద్వారా అపారమైన జ్ఞానం, ఆత్మవిశ్వాసం, అవకాశాలు లభిస్తాయని, పుట్టుకతోనే అన్ని సౌకర్యాలు కలిగిన వారితో సైతం పోటీపడి విజయం సాధించే శక్తిని విద్య అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు తమకు లభిస్తున్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువుపై పూర్తి దృష్టి




సారించాలని, విద్య మాత్రమే తమ జీవితాలను మార్చగలదనే విషయాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని సూచించారు. సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, సమన్వయం, జట్టుస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు అలవడతాయని, భవిష్యత్తులో ఎదురయ్యే వివిధ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు దోహదపడతా యని తెలిపారు. క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థులు కేవలం పాల్గొనడానికే పరిమితం కాకుండా, సాధనలో నిబద్ధత, క్రమశిక్షణ, పరస్పర సమన్వయం ప్రదర్శించాలని సూచించారు. మార్చ్‌ఫాస్ట్‌లో కూడా ప్రతి విద్యార్థి ఒకే విధమైన అడుగులు వేస్తూ, సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. ఏదైనా పనిని శ్రద్ధగా, బాధ్యతగా నిర్వహిస్తున్నారనే అంశం వారి వ్యక్తిత్వాన్ని, అంకితభావాన్ని తెలియజేస్తుందని వివరించారు. ఉద్యోగ ఎంపికలు, పోటీ పరీక్షలు, ప్రైవేటు రంగాలలో అవకాశాలు పొందడంలో వ్యక్తుల క్రమశిక్షణ, చురుకుదనం, సమన్వయం, నేర్చుకోవాలనే ఆసక్తి, అంకితభావం కీలకమని తెలిపారు. విద్యార్థులు ఏ పని చేపట్టినా పూర్తి నిబద్ధతతో, కష్టపడి పనిచేస్తూ నిరంతరం సాధన చేసినట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి డిప్యూటీ తహసిల్దార్ శ్రావణి తో కలిసి జి.ఓ. నంబర్ 76, 58, 59 క్రింద వచ్చిన దరఖాస్తులు, భూ భారతి కార్యక్రమం, భూముల రీ-సర్వే, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. జి.ఓ. నం. 58, 59 లకు సంబంధించిన దరఖాస్తుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. రీ-సర్వేకు సంబంధించిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని, భూ రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు మంజూరు చేసేందుకు అవసరమైన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

## అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్.

### మిట్టపల్లి, గుల్లకోట గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల పరిశీలన

### అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య

**లక్షెట్టిపేట నవంబర్ 11(ప్రజాజ్యోతి):** గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం లక్షెట్టిపేట మండలంలోని మిట్టపల్లి, గుల్లకోట గ్రామ పంచాయతీలను సందర్శించిన ఆయన వివిధ అభి వృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మిట్టపల్లి గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, వ్యక్తిగత ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సోకేపిట్లు, వివి- జి రామ్ జి పనులు, పారిశుధ్య కార్యక్రమాలు, నర్సరీ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఎల్‌నినో ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం అల్పాహారం అందించాలని, విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివి- జి రామ్ జి పనుల్లో కూలీల సంఖ్యను పెంచి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం గుల్లకోట గ్రామ పంచాయతీలో పర్యటించి వివి- జి రామ్ జి పథకంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు, విలేజ్ ఆర్గనైజేషన్ (వీ ఓ) భవనం, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులతో పాటు పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని



సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించడంతో పాటు ప్రతి ప్రభుత్వ భవనానికి కమ్యూనిటీ సోకేపిట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఊటకుంటలు నిర్మించి వర్షపు నీటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. అనిల్ కుమార్, మిట్టపల్లి, గుల్లకోట గ్రామాల సర్పంచులు బానేష్, దేవమణి, ఏపీవో వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శులు రాజమణి, సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ రాజకీయాల్లో మళ్లీ వేడి...!

## పదేళ్లలో మారిన ప్రజాతీర్పు.. 2028 పై పార్టీల దృష్టి కేటీఆర్ పర్యటనలు.. కవిత కొత్త పార్టీ..
## సీఎం రేవంత్ సంక్షేమ పథకాల ప్రచారం.. ఆసక్తికరంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు

**మంచిర్యాల, 11, నవంబర్ (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో మళ్లీ సందడి మొదలైంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండేళ్లకు పైగా సమయం ఉన్నప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే తమ బలాన్ని పెంచుకునే ప్రయత్నాలు ప్రారంభించాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లాలో వరుస కార్యక్రమాలతో పార్టీ శ్రేణులను సమీకరిస్తుండగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్‌కు రాజకీయంగా ప్రాధాన్యతను పెంచుతున్నాయి. మరోవైపు కవిత కొత్త పార్టీ ఏర్పాటు కూడా రాజకీయ చర్చకు దారితీస్తోంది.

### పదేళ్లలో మారిన ప్రజాతీర్పు

2014లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పది అసెంబ్లీ స్థానాల్లో టీఆర్ఎస్ ఏడు, బీఎస్పీ రెండు, కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. 2018లో బీఆర్ఎస్ తొమ్మిది స్థానాలను కైవసం చేసుకుంది అయితే 2023 ఎన్నికల్లో పరిస్థితి పూర్తిగా మారింది. కాంగ్రెస్ నాలుగు, బీజేపీ నాలుగు, బీఆర్ఎస్ రెండు స్థానాలకే పరిమితమయ్యాయి. 2023లో మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోగా, ఖానాపూర్‌లోనూ కాంగ్రెస్ విజయం సాధించింది. సిర్పూర్ (కాగజ్‌నగర్), ఆదిలాబాద్, నిర్మల్, ముధోల్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. ఆసిఫాబాద్, బోథ్ స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచింది. ఈ ఫలితాలు జిల్లాలో మూడు ప్రధాన పార్టీల మధ్య పోటీని స్పష్టం చేశాయి.

### కేటీఆర్ దూకుడు.. బీఆర్ఎస్ పునరాగమన వ్యూహమా?

2023 ఓటమి తర్వాత బీఆర్ఎస్ తిరిగి ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. రామకృష్ణాపూర్, మంచిర్యాల ప్రాంతాల్లో పార్టీ కార్యక్రమాలు, నిర్మల్‌లో రైతు గర్జన వంటి కార్యక్రమాలతో కేటీఆర్ ఉత్తర తెలంగాణపై దృష్టి సారించారు. రైతుల సమస్యలు, ప్రభుత్వ




వైఫల్యాలను ప్రస్తావిస్తూ పార్టీ కేడర్‌లో ఉత్సాహం నింపడం, కోల్పోయిన రాజకీయ పునాదిని తిరిగి నిర్మించుకోవడం ఈ పర్యటనల వెనుక ఉన్న వ్యూహంగా కనిపిస్తోంది.

### రేవంత్‌రెడ్డి పర్యటన.. కాంగ్రెస్‌కు సంక్షేమ పథకాల బలం?

మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించడం కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా ప్రాధాన్యత కలిగించే అంశం. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, కొత్త పింఛన్ల పంపిణీ, ఉచిత విద్యుత్, సన్నబియ్యం వంటి పథకాల అమలును ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకెళ్తోంది. ఈ పథకాల ప్రత్యక్ష ప్రయోజనం పొందుతున్న మహిళలు, పేద కుటుంబాలు, వృద్ధులు, ఇతర లబ్ధిదారుల్లో ప్రభుత్వంపై సానుకూల అభిప్రాయం ఏర్పడితే కాంగ్రెస్‌కు రాజకీయంగా మేలు జరిగే అవకాశం ఉంది. అయితే పథకాల అమలు, అర్హులందరికీ ప్రయోజనాలు అందడం, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి వంటి అంశాలే ప్రజల అభిప్రాయాన్ని ప్రభావితం చేస్తాయి. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక సమస్యలకు పరిష్కారాలు, అభివృద్ధి హామీలు ఎంతవరకు కార్యరూపం దాలుస్తాయన్నది కూడా కీలకం.

### కవిత కొత్త పార్టీతో కొత్త చర్చ..

ఇదే సమయంలో కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేసిన తెలంగాణ రక్షణ




సేన కూడా రాజకీయ చర్చకు వస్తోంది. బీఆర్ఎస్ నాయకత్వంపై ఆమె చేస్తున్న విమర్శలు, కొత్త పార్టీ ద్వారా ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నాలు భవిష్యత్తులో రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేయవచ్చు. అయితే ఈ పార్టీ ప్రభావం ఏ ప్రాంతంలో, ఏ సామాజిక వర్గాల్లో ఎంత ఉంటుందన్నది ఇప్పుడే అంచనా వేయడం తొందరపాటే.

### ప్రజా సమస్యలే అసలైన ఎన్నికల అజెండా

సింగరేణి కార్మికులు, విశ్రాంత ఉద్యోగులు, రైతులు, గిరిజనులు, నిరుద్యోగులు, మహిళలు, పట్టణ ప్రజల సమస్యలే ఉమ్మడి ఆదిలాబాద్ రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయి. పెన్షన్లు, ఉద్యోగాలు, సాగునీరు, గృహ నిర్మాణం, వైద్య సదుపాయాలు, రహదారులు, పారిశ్రామిక అభివృద్ధి వంటి అంశాలపై పార్టీలు చూపే చిత్తశుద్ధిని ప్రజలు గమనించనున్నారు. మొత్తంగా 2014లో బీఆర్ఎస్ ఆధిపత్యం, 2018లో మరింత బలం, 2023లో కాంగ్రెస్, బీజేపీల పుంజుకోవడం ఉమ్మడి ఆదిలాబాద్ రాజకీయాల్లో మారుతున్న ప్రజాతీర్పును తెలియజేస్తున్నాయి. ఇప్పుడు కేటీఆర్ రాజకీయ పర్యటనలు, రేవంత్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, కవిత కొత్త పార్టీ.. ఇవన్నీ 2028 ఎన్నికల దిశగా ఆసక్తికరమైన చర్చకు తెరలేపుతున్నాయి. అయితే రాజకీయ పార్టీల వ్యూహాలకంటే ప్రజలకు అందే సంక్షేమం, అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారమే అంతిమంగా ప్రజాతీర్పును ప్రభావితం చేయనున్నాయి.

# ఆదిలాబాద్ అభివృద్ధికి మరో మైలురాయి

**నూతన ఐటీ టవర్‌ను ఘ నంగా ప్రారంభించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ అభివృద్ధికి మరో మైలు రాయి పడింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఐటీ టవర్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా బుదవారం ఘనంగా ప్రారంభం అయింది. అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి ప్రా రంభించారు. ఈ సందర్భం గా మంత్రి శ్రీధర్ బాబు కి ఖా నాపూర్ ఎమ్మెల్యే బొజ్జు ప టేల్, ఆదిలాబాద్ మున్సి ప ల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి, బోథ్ నియో జ కవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీ కాంత్ రెడ్డి, మాజీ డీసీసీ అ ధ్యక్షులు సాజిద్ ఖాన్, టీ పీ సీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మా ర్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్ మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ ఘన స్వాగతం పలికారు. మంత్రి తో కలిసి ఐటీ టవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, జిల్లాలో ఐటీ రంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,




తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితంచే యకుండా జిల్లా కేంద్రాలకు విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగు తోందని, ఆదిలాబాద్‌లో ఐటీ టవర్ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఐటీ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవ కాశాలు అందుబాటులోకి వస్తాయని, జిల్లాలో పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధికి కొత్తదారులు తెరుచుకుంటాయని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఐటీ రంగాన్ని జిల్లాలకు విస్తరిం చేందుకు కృషి చేస్తున్న మం త్రి శ్రీధర్ బాబు నాయక త్వంలో ఈ ఐటీ టవర్ స్థానిక యువతకు కొత్త అవ కాశాలకు వేదికగా నిలుస్తుందని, ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిలో కీలకమైలు రాయిగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు జరిగేలా భూముల రీసర్వే పారదర్శకంగా నిర్వహించాలి

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి






**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి)** భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, ప కడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవె న్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి అధి కారులను ఆదేశించారు. రీస ర్వేలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, తొందరపాటుతో తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహిం చిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి రీసర్వే పురోగతిని సమీక్షించారు. నవంబర్ నెలా ఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతగా ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షాలేని గ్రామాల్లో రీసర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశిం చారు. ప్రతి మండలంలో ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేసి, లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగిం చుకోవాలని సూచించారు. రీసర్వే సమయంలో రైతుల కు ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని, అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. అసైన్డ్ భూముల పట్టాలు, భూముల విస్తీర్ణం, ప్రభుత్వ భూములు, గతంలో సేకరించిన భూము ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. రాబోయే ఏడాదిన్నరలో మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. రీసర్వేలో అక్రమాలు, అవకతవకలకు పాల్పడే అధికారులపై సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్ రావు, ల్యాండ్ సర్వే ఏడీ ప్రభాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 6 లక్షల మంది గిగ్ వర్కర్లు..

## వారి సంక్షేమానికి ప్రత్యేక చట్టం, యాప్..!

## గిగ్ వర్కర్లతో రాహుల్ గాంధీ ర్యాలీ.. ఈ నెల 14న హైదరాబాద్‌కు రాక

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి




**మంచిర్యాల, 11, నవంబర్ (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో గిగ్ వర్కర్ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు కనీస వేతనాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు . రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా గిగ్ వర్కర్లకు న్యాయం చేయాలని సూచించారని గుర్తుచేశారు. ప్రస్తుతం అనేక మంది గిగ్ వర్కర్లు బహుళజాతి సంస్థల్లో పనిచేస్తున్నారని, అయితే వారికి కనీస సదుపాయాలు కూడా అందడం లేదని మంత్రి అన్నారు. రాష్ట్రంలో సుమారు 6 లక్షల మంది గిగ్ వర్కర్లు ఉన్నారని, వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయని తెలిపారు. వారి సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం గిగ్ వర్కర్స్ చట్టాన్ని తీసుకొచ్చామని, భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించామని తెలిపారు . ఈ నెల 14న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారత్ సమ్మిట్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరవుతున్నారని, ఈ సందర్భంగా గిగ్ వర్కర్లతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు , శిల్పకళా వేదిక నుంచి హెచ్‌ఐసీసీ వరకు జరిగే ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ స్వయంగా పాల్గొంటారని తెలిపారు . గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక యాప్‌ను తీసుకొస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఈ యాప్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని మంత్రి సూచించారు. యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న గిగ్ వర్కర్లు ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గిగ్ వర్కర్ల హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

## కలెక్టరేట్లో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

పాల్గొన్న అదనపు కలెక్టర్లు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 11 ,( ప్రజాజ్యోతి )** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావులు పాల్గొన్నారు.ఈ జయంతి వేడుకలలో భాగంగా ముందు గా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయం తిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గొప్ప పాత్ర పోషించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం తర్వాత భారతదేశానికి మౌలానా తొలి విద్యాశాఖ మంత్రిగా సేవలు అందించారని వివరించారు. విద్యా శాఖ మంత్రిగా విద్యారంగానికి ఆయన విశిష్ట సేవలు అందించా రని వివరించారు. విద్యారంగం అభివృద్ధికి నిరంతరం శ్రమించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారతదేశ విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. మౌలానా అబుల్ కలాం వంటి మహనీయుల జయంతి వేడుక ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు.ఈ జయంతి వేడుకలలో డిఈఓ భోజన్న, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, మైనారిటీ సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాసర నూతన ఎంపీడీవోను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**బాసర నవంబర్ 11 (ప్రజా జ్యోతి)** బాస ర మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరిం చిన నూతన అధికా రిని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం ఈరోజు కార్యాల యంలో మర్యాదపూ ర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఎంపీడీవోను శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మండలంలోని పలు గ్రామాల సమస్యలు, మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం మరియు ఉపాధి హామీ పనుల ప్రగతి తదితర అంశాలపై చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం అందు బాటులో ఉంటూ మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎంపీడీవో ప్రజాప్రతినిధులు, నాయకుల సమన్వయంతో మండల ప్రగతికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మామ్మయి రమేష్, స్టేట్ సెక్రటరీ సుద్దోల్ల గంగాప్రసాద్, మాజీ డీసీసీ జనరల్ సెక్రటరీ సంజు రావు దేశు ఖ్, మాజీ ఎంపీటీసీ ఖలీల్, కాంగ్రెస్ నాయకులు సిహెచ్ నాగరాజ్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గురప్ప శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆజాద్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

**విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం**

**ఆసిఫాబాద్ , నవంబరు 11** ప్రజా జ్యోతి స్వాతంత్ర్య సమర యోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న పురస్కార గ్రహీత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జనకపూర్‌లోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆజాద్ పోషించిన పాత్ర, దేశ విద్యారంగ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమానత్వం, మతసామరస్యం, జాతీయ సమైక్యతకు ఆయన చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని విశ్వసించిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించడం సముచితమన్నారు.



కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, డీసీసీ ఉపాధ్యక్షులు తారీక్, భీమ్‌రావు, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ కాలీం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాపర్తి మురళి, ప్రధాన కార్యదర్శి బాలు, పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్ హస్మీ, మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షఫీ, వషిం తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్ ఎయిడ్ కేంద్రం నిర్వహణపై అనుమానాలు!

## అనుమతులు లేకుండానే వైద్య సేవలు అందిస్తున్నారా?

## వైద్యశాఖ అధికారులు తనిఖీలు చేపట్టాలని స్థానికుల డిమాండ్

**ఆసిఫాబాద్ , నవంబరు 10** ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో కొనసాగుతున్న ఓ ఫస్ట్ ఎయిడ్ కేంద్రం నిర్వహణపై పలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రథమ చికిత్స కేంద్రం పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు అందిస్తున్నారనే అనుమానాలు స్థానికుల్లో నెలకొన్నాయి. కేంద్రం నిర్వహణకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా? నిర్వాహకులకు వైద్య సేవలు అందించే అర్హతలు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.కేంద్రం వెలుపల ఏర్పాటు చేసిన బోర్డుపై నిర్వాహకుల విద్యార్హతలను ప్రదర్శించగా, లోపల రోగుల కోసం పడకలు, రక్తపోటు పరీక్ష పరికరాలు, సెలైన్ స్టాండ్లు తదితర వైద్య పరికరాలు ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం రిజిస్ట్రేషన్, నిర్వహణ అనుమతులు, అందిస్తున్న వైద్య సేవలపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల తనిఖీలు ఎక్కడ?**

ఫస్ట్ ఎయిడ్ కేంద్రం పరిధికి మించి చికిత్సలు అందిస్తున్నారనే ఆరోపణలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. నిర్వాహకుల విద్యార్హతలు, వైద్య సేవల




అర్హతలు, కేంద్రం రిజిస్ట్రేషన్, మందుల నిల్వలు, రోగులకు అందిస్తున్న చికిత్సలపై సమగ్రంగా తనిఖీలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్, వైద్యశాఖ అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. అధికారుల విచారణతోనే ఈ ఆరోపణల్లో నిజానిజాలు తేలాల్సి ఉంది.

# పీఎం జన్మన్ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత ఏదీ?

**కొలాం గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్న కాంట్రాక్టర్లు, దళారులు**

**క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి నాణ్యత లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి: సీడం అన్నిగా**



**ఆసిఫాబాద్ , నవంబరు 11** ప్రజా జ్యోతి కొలాం పీవీటీజీ కుటుంబాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎం జన్మన్ పథకం ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని కొలం సేవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీడం అన్నిగా ఆరోపించారు. కొలాం గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొందరు కాంట్రాక్టర్లు, దళారులు నాసిరకం నిర్మాణాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం వాంకిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా సుమారు 156 కొలాం పీవీటీజీ కుటుంబాలకు పీఎం జన్మన్ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. అయితే వాంకిడి మండలంలోని చౌపన్‌గూడ, చిచ్చుపల్లి, పాఠాగూడ, దొడ్డిగూడ, సోనాపూర్, ఖిరిడి తదితర గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తే ఆశించిన స్థాయిలో నాణ్యత కనిపించడం లేదన్నారు.నాసిరకం నిర్మాణ సామగ్రిని ఉపయోగిస్తే ఇళ్లు ఎక్కువకాలం మన్నికగా ఉండవని, దీంతో పేద ఆదివాసీ కుటుంబాలు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పేదలకు శాశ్వత నివాసం కల్పించాల్సిన పథకంలో ఇలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోవడం ఆందోళనకరమన్నారు.జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించాలని కోరారు. నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లు, దళారుల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి కొలాం పీవీటీజీ కుటుంబానికి నాణ్యమైన, పటిష్టమైన ఇల్లు నిర్మించి అందించాలని సీడం అన్నిగా కోరారు.

# పత్తి తూకంలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**రైతులను మోసం చేస్తే సహించేది లేదు**

**ప్రైవేట్ కొనుగోలుదారులు నిబంధనలు పాటించాలి**

**: తుడుం దెబ్బ అధ్యక్షుడు పంద్రం సురేష్**

**ఆసిఫాబాద్ , నవంబరు 11** ప్రజా జ్యోతి పత్తి కొనుగోళ్లలో తూకం అక్రమాలకు పాల్పడుతూ ఆదివాసీ రైతులను నష్టపరిస్తే సహించేది లేదని వాంకిడి మండల తుడుం దెబ్బ అధ్యక్షుడు పంద్రం సురేష్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో తుడుం దెబ్బ నాయకులు అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొందరు ప్రైవేట్ పత్తి కొనుగోలుదారులు తూకంలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. కష్టపడి పంట పండించిన రైతుల నుంచి పత్తి కొనుగోలు చేసే సమయంలో 10 నుంచి 50 కిలోల వరకు తక్కువగా తూకం చూపిస్తూ నష్టపరుస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ప్రైవేట్ కొనుగోలుదారులు నిబంధనల ప్రకారం తూకం వేసి రైతులకు న్యాయం చేయాలని సూచించారు. తూకంలో మోసాలు జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. ప్రైవేట్ పత్తి కొనుగోలు కేంద్రాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తుడుం దెబ్బ నాయకులు దుర్వ



బాను, మాడవి చందు, పూసం సురేష్, సుర్పం రాము, సుర్పం ధర్ము తదితరులు పాల్గొన్నారు.

## రైతు గర్జనకు కదిలిన గులాబీ దండు!



**నేరడిగొండ, నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నిర్మల్ జిల్లాలో నిర్వహించిన 'రైతు గర్జన' కార్యక్రమం బోథ్ నియోజకవర్గంలో తీవ్ర ఉత్సాహాన్ని నింపింది. రైతు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేపట్టిన ఈ బహిరంగ సభకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో కలిసి నియోజకవర్గ స్థాయి నేతలు, కార్యకర్తలు, కేటీఆర్ అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.గ్రామగ్రామాన పండుగ వాతావరణం -- జెండాలతో గులాబీ శ్రేణుల నినాదాలు రైతు గర్జనను విజయవంతం చేసేందుకు నేరడిగొండ మండల కేంద్రంతో పాటు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున సమీకృతమయ్యారు. వాహనాల శ్రేణితో, చేతిలో పార్టీ జెండాలు పట్టుకుని జై బీఆర్ఎస్, జై కేటీఆర్ నినాదాలతో ప్రయాణమయ్యారు. కేటీఆర్ పిలుపునకు మద్దతుగా సమిష్టిగా కదిలిన పార్టీ శ్రేణులతో గ్రామాల్లో ఉత్సాహపూరిత వాతావరణం కనిపించింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు, యువజన నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ ఐటీ టవర్ ప్రా రంభోత్సవానికి విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ఘన స్వాగతం పలికారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఐటీ టవర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రా ష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఐటీ టవర్ ప్రారంభోత్సవ కార్యక్రమానంతరం ఆదిలా బాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా ఆది లాబాద్ జిల్లా కాంగ్రెస్ కమి టీ (డిసిసి) అధ్యక్షులు డాక్ట ర్ నరేష్ జాదవ్ మంత్రి శ్రీధర్ బాబుని శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు ఆది లాబాద్ జిల్లా కాంగ్రెస్ కా ర్యాలయాన్ని సందర్శించి, కొంత సమయం పార్టీ నా యకులు, కాంగ్రెస్ కార్యకర్త లతో గడిపారు. ఈ సంద ర్భంగా కార్యకర్తలతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి అభిప్రాయాలను తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, పార్టీ ముఖ్యులు, ప్రజా ప్రతి నిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారదర్శకంగా భూ రీసర్వే పూర్తి చేయాలి

### నిర్ణీత గడువులో సర్వే పనులు పూర్తి చేయాలి

### భూ యజమానులకు స్పష్టమైన హక్కులు, సరిహద్దులు కల్పించాలి: మంత్రి పొంగులేటి






**ఆసిఫాబాద్, నవంబరు 11 ప్రజా జ్యోతి** రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ, సర్వే శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీసర్వే పురోగతిని సమీక్షించారు.రాష్ట్రంలోని 10,954 రెవెన్యూ గ్రామాల్లో మొదటి దశలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో 2,720 గ్రామాలను ఎంపిక చేసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటివరకు వెయ్యి గ్రామాల్లో సర్వే పనులు ప్రారంభించగా, 416 గ్రామాల్లో పూర్తయ్యాయని పేర్కొన్నారు. మిగిలిన గ్రామాల్లో పనులను వేగవంతం చేయాలని సూచించారు. పాత రెవెన్యూ రికార్డులు, పహాణీలు, సెత్వార్, టిప్పన్, ఎఫ్ఎంబీ, గ్రామ నక్షాల ఆధారంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూముల హద్దులను ఖచ్చితంగా గుర్తించాలని ఆదేశించారు.సర్వే పూర్తయిన తర్వాత భూ యజమానులకు నోటీసులు జారీ చేసి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించాలని, అప్పీళ్లను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. రీసర్వే పూర్తయిన ప్రతి భూ కమతానికి ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి భూభారతి పోర్టల్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. గ్రామసభలు, రైతు సమావేశాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిన స్థలాల వివరాలను కూడా రీసర్వే సమయంలో సంబంధిత రికార్డులతో పరిశీలించాలని మంత్రి సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు సజావుగా సాగేందుకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.హరిత మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ రీసర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వరరావు, ల్యాండ్ సర్వేయర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి బాటలు వేసిన ఆజాద్‌కు ఘన నివాళి

**జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా మందమర్రిలో కార్యక్రమం.**

**మందమర్రి, నవంబర్ 11(ప్రజాజ్యోతి):** దేశ స్వాతంత్ర్య పోరాటం లో కీలక పాత్ర పోషించడంతో పాటు, స్వాతంత్ర్యానంతరం భారత విద్యావ్యవస్థ అభివృద్ధికి పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని పలువురు కొనియాడారు. ఆయన జయంతి, జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మందమర్రి పట్టణంలోని సింగరేణి హైస్కూల్ మైదానంలో మనోవికాస పాఠశాల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా దేశానికి ఆజాద్ అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడి గా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. మహాత్మాగాంధీ చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమం, ఖిలాఫత్ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలు శిక్ష అనుభవించారు. 1920లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు.స్వాతంత్ర్యం అనంతరం దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆజాద్ 1947 నుంచి 1958 వరకు సుమారు 11 ఏళ్ల పాటు విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారు. దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి, ఉన్నత విద్యకు ప్రాధాన్యత కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అంతేకాకుండా 1912లో 'అల్ హిలాల్' ఉర్దూ వారపత్రికను ప్రారంభించి తన రచనల ద్వారా ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని పెంపొందించారు. దేశానికి ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా 1992లో మరణానంతరం భారతరత్న పురస్కారం లభించింది.విద్య ద్వారానే వ్యక్తి వికాసంతో పాటు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందనే ఆజాద్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యలో రాణించడంతో పాటు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ముస్లిం మైనారిటీ నాయకులు ఎం.డి. యాకూబ్, ఎం.డి. షరీఫ్, ఇమామ్ సాబ్ ముజఫర్ హుస్సేన్, ఎం.డి. నిజాం, ఎం.డి. షుకూర్, ఎం.డి. జాఫర్, ఎం.డి. రహమత్ ఖాన్, ఎం.డి. ఇసాక్, ఎం.డి. కాజా, మనోవికాస పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా లక్ష్మీనారాయణకు అదనపు బాధ్యతలు

కలెక్టర్ కె.హరిత ఉత్తర్వులు జారీ




**ఆసిఫాబాద్, నవంబర్ 11 ప్రజా జ్యోతి** జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు కలెక్టర్ కె.హరిత తెలిపారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు లక్ష్మీనారాయణ ఈ బాధ్యతలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

## మల్లాపూర్‌లో సీతాఫలం పల్ప్ పరిశ్రమకు అడుగులు.

పరిశ్రమ ఏర్పాటుకు స్థల పరిశీలన..

పంట దిగుబడిపై రాష్ట్రస్థాయి బృందం సర్వే..



**ఉట్నూర్, నవంబర్ 11(ప్రజా జ్యోతి)** గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి, స్థానికంగా ఉపాధి అవకాశాల కల్పనకు మరో ముందడుగు పడనుంది. ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్ చొరవతో మల్లాపూర్ గ్రామంలో సీతాఫలం గుజ్జు తయారీ పరిశ్రమ ఏర్పాటుకు కసరత్తు చేసారు.ఇందులో భాగంగా మంగళవారం రాష్ట్రస్థాయి బృందం గ్రామాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు పరిశ్రమ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించడంతో పాటు గ్రామ పరిధిలోని సీతాఫలం తోటలను సందర్శించారు. పంట విస్తీర్ణం, దిగుబడి, అందుబాటులో ఉన్న సీతాఫలం పరిమాణం, ఉత్పత్తి సామర్థ్యం తదితర అంశాలపై వివరాలు సేకరించారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ముడిసరుకు లభ్యత, ఇతర అనుకూల పరిస్థితులను పరిశీలించారు. క్షేత్రస్థాయి సర్వే ఆధారంగా సాధ్యాసాధ్యాలను అంచనా వేసి సమగ్ర నివేదికను ప్రాజెక్టు అధికారికి అందించనున్నారు.రైతులకు మెరుగైన ఆదాయం.. స్థానికులకు ఉపాధి మరియు, మల్లాపూర్‌లో సీతాఫలం గుజ్జు తయారీ పరిశ్రమ ఏర్పాటు జరిగితే గిరిజన రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. పండించిన సీతాఫలాలకు స్థానికంగానే మార్కెటింగ్ సదుపాయం కల్పించడంతో పాటు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుంది. పంట వృథా కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి మార్గం సుగమం కానుంది. పరిశ్రమ అందుబాటులోకి వస్తే గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సెర్ప్ సీనియర్ మేనేజర్ మారుతి, యువ నిపుణుడు యశ్వంత్, జేడీఎం నాగభూషణం, డీఎల్‌సీ శివ శంకర్, మల్లాపూర్ సర్పంచ్ కనక అనసూయబాయి, ఉప సర్పంచ్ ధుండే రావు గోపిచంద్, గ్రామ పటేల్ రాజు, వార్డు సభ్యురాలు వీయూ గంగామణి, గ్రామ కార్యదర్శి కవిందర్ రాథోడ్, మహిళా సంఘాల నాయకురాలు అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి శక్తికి నైపుణ్యం జోడిస్తే అవధులు లేని విజయం

ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి)** ప్రతి విద్యార్థిలో శక్తి సామ ర్థ్యాలుంటాయని, వాటికి నై పుణ్యాన్ని జోడిస్తే అవదులు లేని విజయ తీరాలకు చేరవచ్చని ఎంపీ గొడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.పట్టణంలోని న్యూ హౌజింగ్ బోర్డుకాల నీలో గల మహాత్మ జ్యోతి భాపులే బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఉమ్మడి జిల్లాస్తాయి ఎంజెపి బాలికల క్రీడోత్సవ వేడుకలు ఘనంగ ప్రారంభమ య్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు జ్యోతిని వెలిగించి, మహనీయుల చిత్రాలకు నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రీడాకారులకు సహజంగానే శారీరక దృడత్వం ఉంటుందని, దీనికి క్రీడా నైపుణ్యాలను జత కలిపితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. చదువై నా, క్రీడలైనా మరే ఇతర రంగమైనా నిర్దేశిత లక్ష్యం, పట్టుదల,కష్టించేతత్వం, నైపుణ్యం ఉంటే అనుకున్నది సాధించవచ్చన్నారు. ప్రపంచ వేదికలపై దేశప్రతిష్టను పెంచిన క్రీడాకారులను, శాస్త్ర సాంకేతిక రంగాల్లో దే శాన్ని అగ్రపథాన నిలిపిన మేధావులను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు.

## గ్యాస్ సిలిండర్ పేలి దగ్ధమైన ఇంటి ప్రమాద దుర్ఘటన బాధితుడు ఎల్ములే మోహన్ కుటుంబాన్ని పరామర్శ

నిత్యవసర సరుకులు నగదు అందజేత, బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ

సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ రావు:





**నవంబర్11,సిర్పూర్-టి నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి): మండల కేంద్రం లోని దుబ్బగూడ హాబిటేషన్లో నిన్న గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం అయిన ఘటనలో బాధితుడు ఎల్ములే మోహన్ కుటుంబాన్ని పరామర్శించిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ రావు .ఈ సందర్భంగా వారికి ఆర్థిక సహాయం నిత్యావసర సరుకులను అందజేశారు.వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఒడ్డేటి నాగమణి నన్నయ్య, పారిగాం సర్పంచ్ చెంకాపురి లావణ్య, పెద్దబండ సర్పంచ్ రాచర్ల రజిత మహేష్, ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డయల్ 100 ఫిర్యాదులపై క్షణాల్లో స్పందించి తక్షణ సహాయం అందించాలి

రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక నిఘా

రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లను ప్రతినెల తనిఖీ చేయాలి

గ్రామాల్లో సైబర్ క్రైమ్, రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించాలి

రాత్రివేళ అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రల తనిఖీలు నిర్వహించాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి)** ప్రజలకు అత్యవసర సమయాల్లో ఆపద్బాంధవులుగా నిలుస్తూ డయల్ 100 ఫిర్యాదులపై క్షణాల వ్యవధిలో స్పందించి తక్షణ సహాయం అందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ సూచించారు. బుధవారం స్థానిక పోలీస్ హెడ్ క్వా ర్టర్స్‌లోని సమావేశ మంది రంలో జిల్లావ్యాప్తంగా డయ ల్ 100, బ్లూకోర్ట్ సిబ్బందితో సమావేశం నిర్వహించి ప లు సూచనలు చేశారు. ప్రజ లు డయల్ 100కుఫిర్యాదు చేసిన వెంటనే ఫోన్ ద్వారా సంప్రదించి పోలీసు సిబ్బం ది వస్తున్నారని భరోసా క ల్పించాలని, సంఘటన స్థ లానికి వేగంగా చేరుకొని బా ధితులకు అవసరమైన స హాయం అందించాలని తెలిపారు. పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా, రాష్ట్రస్థాయిలో పోలీసు శాఖ కీర్తి ప్ర తిష్టలు పెరిగేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచిం చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మండల పరిధిలో ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిం చాలని, ప్రతి ప్రమాద కేసులో నిందితులకు డ్రంక్ అం డ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిం చాలని తెలిపారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లను ప్రతి నెల తనిఖీ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచాలని, రాత్రివేళ అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తుల వేలి ముద్రల తనిఖీలు నిర్వహిం చాలని ఆదేశించారు. గ్రా మాలను సందర్శిస్తూ సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మాద కద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించా లని, మండల పరిధిలో ఏర్పాటు చేసిన పాయింట్ బు క్స్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించా రు. ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు డయల్ 100 లేదా 112 ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. సమాచార సేకరణను పటిష్టంగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు, నేరరహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, డయల్ 100, బ్లూ కోర్ట్ అధికారులు, సిబ్బంది ప్రత్యక్షంగా, జిల్లాలోని పోలీస్ స్టేషన్ అధికారులు వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా పా ల్గొన్నారు.

# భూ రీసర్వే పారదర్శకంగా.. నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలి

## రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి






**మంచిర్యాల, 11,నవంబర్ 11 (ప్రజాజ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన పేదలకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణ పనులు సజావుగా కొనసాగేందుకు, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ, సర్వే, సంబంధిత శాఖల అధికారులతో భూ రీసర్వే పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సాంకేతిక అంశాలు, రైతుల స్పందన, సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో సుదీర్ఘ కాలం తర్వాత చేపట్టిన సమగ్ర భూ రీసర్వే అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని, తరతరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూ యజమానికి వారి భూమిపై స్పష్టమైన హక్కులు, ఖచ్చితమైన సరిహద్దులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలు ఉండగా, మొదటి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల్లో ఒక్కో జిల్లాకు 70 గ్రామాల చొప్పున మొత్తం 2,720 గ్రామాల్లో రీసర్వే చేపట్టినట్లు వివరించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1,000 గ్రామాల్లో సర్వే పనులు ప్రారంభం కాగా, 416 గ్రామాల్లో పూర్తయ్యాయని, మిగిలిన గ్రామాల్లో పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు.భూ రీసర్వే సమయంలో పాత రెవెన్యూ రికార్డులు, పహాణీలు, సెత్వార్, టిప్పన్లు, ఎఫ్‌ఎంబీ, గ్రామ నక్షాలు, సర్వే నంబర్లు, భూముల విస్తీర్ణం, సబ్ డివిజన్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. రికార్డుల్లోని వివరాలను క్షేత్రస్థాయి లోని వాస్తవ పరిస్థితులతో సరిపోల్చుకుంటూ సర్వే నిర్వహించాలని, భూముల హద్దులు, సర్వే నంబర్ల విభజనలు, విస్తీర్ణంలో వ్యత్యాసాలు ఉంటే సంబంధిత ఆధారాలతో పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్, రోవర్లు, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్, క్యూ జీఐఎస్ వంటి సాంకేతిక విధానాలతో భూముల సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించాలని, సేకరించిన వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసి భద్రపరచాలని తెలిపారు.సర్వే పూర్తయిన అనంతరం సంబంధిత భూ యజమానులకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, వారి భూముల విస్తీర్ణం, సరిహద్దులు, సర్వే నంబర్ల వివరాలను పరిశీలించుకునే అవకాశం కల్పించాలని అన్నారు. నోటీసులు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు వాటికి సంబంధించిన రికార్డులను నిర్వహించాలని సూచించా రు. రైతులు, భూ యజమానుల నుంచి వచ్చే అభ్యంతరాలను నిర్లక్ష్యం చేయకుండా రిజిస్టర్‌లో నమోదు చేసి, పాత రెవెన్యూ రికార్డులు, సర్వే నక్షాలు, ఇతర భూ పత్రాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. సర్వే ఫలితాలతో ఏకీభవించని వారికి అప్పీల్ చేసుకునే అవకాశాన్ని తెలియజేయాలని, పెండింగ్‌లో ఉన్న అభ్యంతరాలు, అప్పీళ్లను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు.భూ రీసర్వే ప్రక్రియపై రైతులు, భూ యజమానులు, గ్రామ ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, గ్రామ సభలు, రైతు సమావేశాలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కరపత్రాలు, మైక్ ప్రకటనలు, ఇతర సమాచార మాధ్యమాల ద్వారా ప్రజలకు వివరాలు తెలియజేయాలని అన్నారు. రీసర్వే వల్ల కలిగే ప్రయోజనాలు, భూముల హద్దుల నిర్ధారణ, భవిష్యత్తులో భూ వివాదాల నివారణ, డిజిటల్ భూ రికార్డుల ప్రాధాన్యతను వివరించి ప్రజల్లో ఉన్న అపోహలు, సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రతి భూ కమతానికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యగా భూదార్ నంబర్ కేటాయించే ప్రక్రియను వేగవంతం చేసి, భూముల హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలను భూ భారతి పోర్టల్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. తద్వారా భవిష్యత్తులో భూముల కొనుగోలు, విక్రయాలు, రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్ల సమయంలో భూ యజమానులకు ఎదురయ్యే సమస్యలను తగ్గించవచ్చన్నారు.జిల్లా కలెక్టర్లు గ్రామాల వారీగా రీసర్వే పురోగతిని నిరంతరం పర్యవేక్షించా లని, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), సబ్ కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సర్వే సిబ్బందికి అవసరమైన సాంకేతిక పరికరాలు, శిక్షణ, ఇతర సౌకర్యాలు కల్పించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. భూ రీసర్వే అనేది కేవలం భూముల కొలతలకు సంబంధించిన కార్యక్రమం మాత్రమే కాదని, భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా ప్రతి భూ యజమానికి భద్రమైన హక్కులు కల్పించే కీలక కార్యక్రమమని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు. అర్హులైన పేదలకు కేటాయించిన స్థలాల విషయంలో ఎవరూ అనవసర అభ్యంతరాలు వ్యక్తం చేయడం, లబ్ధిదారులకు ఇబ్బందులు కలిగించడం, స్థలాల వద్ద సమస్యలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. భూ రీసర్వే నిర్వహించే సమయంలో ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిన స్థలాల వివరాలను సంబంధిత రికార్డులతో పరిశీలించాలని, ఏవైనా సమస్యలు లేదా అభ్యంతరాలు తలెత్తితే నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. లబ్ధిదారులకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణ పనులు సజావుగా కొనసాగేందుకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హులైన పేదలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటం అధికారుల బాధ్యతని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ,జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైన రోవర్లను అధికారులకు అందించి పనులు చేపడుతున్నామని వివరించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని కూడా క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్మాణ పనులు సజావుగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి దగ్ధమైన ఇంటిని సందర్శించి,ఆ కుటుంబానికి ఓదార్చి, మీకు అండగా ఉంటామని ధైర్యం కల్పించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా కార్యదర్శి బి. అదిత

**ఇల్లు దగ్ధమై కట్టుబట్ట లతో మిగిలిన బాధితురాలికి తన వంతు నగదు అంద జేసిన, బి.అదిత**

**ప్రమాద ఘటనాలో సర్వం కోల్పోయిన కుటుంబానికి బియ్యం బస్తాతో పాటు నిత్య అవసర సరుకులు అందజేత:**

**ఎలాంటి ఆలోచనలు పెట్టుకోకుండా నిర్భయంగా ఉండాలని కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ పరంగా ఆదుకునేందుకు సిద్ధముగా ఉన్నామని భరోసా కల్పించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆదిత:**



**నవంబర్11,సిర్పూర్-టి నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని దుబ్బగూడా గ్రామంలో సోమవారం గ్యాస్ పేలి పూర్తిగా దగ్ధమైన ఇంటిని సందర్శించి పరిశీలించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి బి. ఆదిత. అగ్ని ప్రమాద దుర్ఘటనలో సర్వసం కోల్పోయి నష్టపోయిన కుటుంబ యజమాని ఎల్ములే మోహన్ కుటుంబాన్ని పరమార్శించి, ఓదార్చారు.ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా తన వంతు నగదు ఆర్థిక సాయం అందజేసి, బియ్యం బస్తాతో పాటు కావాల్సిన నిత్యవసర సరుకులు అందజేశారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటామని అన్ని విధాల ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ధైర్యం కల్పించారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి పార్టీ అండగా,తోడుగా, ధైర్యంగా ఉంటామని ఆల్ ఇండియా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి అధిత అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్‌కు కరువు ఎందుకొచ్చింది?

**మంచిర్యాల :** గోదావరి ఒర్సుకొని పారే నిర్మల్ జిల్లాలో తొమ్మిది మండలాలు కరువు మండలాలు ఎట్లయితయ్. అసలు నిర్మల్ జిల్లాకు కరువు ఎట్లా వస్తది. జిల్లాలో కడెం, సదర్మాట్, సుద్దవాగు, స్వర్ణ ఇన్నీ ప్రాజెక్టులు పెట్టుకొని, గోదావరి నదిని పక్కన పెట్టుకొని, పంపులు ఆన్‌చేస్తే నీళ్లు నిండే సౌలత్ పెట్టుకొని.. ఎందుకు వచ్చింది కరువు నిర్మల్ రైతులు ఆలోచించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ రైతు గర్జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

జూలైలోనే కాళేశ్వరం ఎత్తిపోయమని మేము అడిగితే పట్టించుకోలేదని.. ఆ నీళ్లు కనక ఎత్తిపోసి ఉంటే ఇవాళ ఎస్సారెస్పీలో నూరు టీఎంసీల నీరు ఉండేదని, అక్కడి నుంచి సరస్వతీ కెనాల్‌తో మీ సదర్మాట్ బ్యారేజీ, కడెం ప్రాజెక్టులకు బ్రహ్మాండంగా నీళ్లు వచ్చే పరిస్థితి ఉండేదన్నారు. అందుకే నీను నిర్మల్ వేదికగా అడుగుతున్నా రేవంత్‌రెడ్డిని మన ఎస్సారెస్పీ ఎందుకు ఎండింది? ఆంధ్రా ప్రాజెక్టులు ఎందుకు నిండినయ్ సమాధానం చెప్పు. ఆంధ్రాకు నీళ్లు, తెలంగాణకు ఎక్కిళ్లు ఎందుకో సమాధానం చెప్పాలంటూ నిలదీశారు. కడెం ప్రాజెక్టు కింద నీళ్లు బంద్ పెట్టడంతో పంటలు ఆగమైతున్నాయని రైతులు ధర్నాలు చేస్తున్నారని.. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్‌లోకి నీళ్లు లిఫ్ట్ చేస్తే.. ఇవాళ బ్రహ్మాండంగా నీళ్ల జాతర జరుగుతుండేదన్నారు.

రైతులు ఇబ్బందులు పడొద్దని కేసీఆర్ సదర్మాట్ బ్యారేజీ కడితే దాన్ని వాడుకోవడం కూడా ఈ కాంగ్రెస్ సన్నాసులకు చేతకావడం లేదంటూ కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో నేనే దిలావర్‌పూర్ మండలంలో 27వ ప్యాకేజీ కింద గుండ్లపల్లి లక్ష్మీనరసింహాస్వామి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించానని, కాళేశ్వరం నీళ్లకు ఎస్సారెస్పీకి తీసుకొచ్చే సౌలత్ ఏదైతే ఉందో.. దాన్ని వాడుకుంటే, రివర్స్ పంపింగ్ చేసి ఉంటే శ్రీరాంసాగర్ బ్రహ్మాండంగా నీళ్లతో కళకళలాడి, ఈ సరస్వతీ కాలువతో చిన్నచిన్న లింక్‌లు అన్నింటినీ నీళ్లు రాకపోతుండేనా రైతులు ఆలోచించాలన్నారు.

### కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగం

కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగమయ్యారని, రైతుల ఇంటి ముందు సాగు డప్పు మోగుతుందని కేటీఆర్ అన్నారు. పంటలు కొనరు, విత్తనాలు ఇయ్యరు, యూరియా సరఫరా చేయరు.. అని మండిపడ్డారు. క్యూలైన్‌లలో యూరియా బస్తాల కోసం తల్లాడి తల్లాడి చచ్చిపోయే పరిస్థితి, రుణమాఫీ చేయకపోతే బ్యాంకులకు పోయి పురుగుల మందు తాగి సచ్చిపోయిన పరిస్థితులు ఇదే ఆదిలాబాద్‌లో చూశామన్నారు. ఇదే నిర్మల్ నుంచి బోథ్ నియోజకవర్గానికి పోతుంటే ఆలూరు చెరువు మూడున్నర, నాలుగు వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే చెరువును సైతం మిషన్ కాకతీయలో బాగు చేసింది కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. గోదావరి, కృష్ణ నదుల్లో ఒక్కో నీటి బొట్టును ఒడిసిపట్టింది కేసీఆర్ అటు కాళేశ్వరమైనా.. ఇటు సదర్మాట్ బ్యారేజీ అయిన కట్టిన నాయకుడు కేసీఆర్ అన్నారు. నేను చెప్పిన మాటలన్నీ వాస్తవమా కాదా.. బీఆర్ఎస్ హయాంలో ఎట్లుండే పరిస్థితి ఇప్పుడు ఎలా మారిందో నిర్మల్ జిల్లా రైతన్నలు ఆలోచించాలన్నారు.

### బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలను గెలిపిస్తే ఏం లాభం జరిగింది

నిర్మల్‌లో బీజేపీ ఎమ్మెల్యేను గెలిపించారు. ఆ ఎమ్మెల్యే ఎన్నికలకు ముందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తా, నిర్మల్‌ను స్మార్ట్ సిటీ చేస్తా, వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రి తెస్తా, రైల్వే లైన్ తెస్తా, ఉపాధి కల్పన చేస్తా, పేదలకు పట్టా భూములిస్తా, ఉన్నత విద్యాసంస్థలు తెస్తా అని చెప్పిండు. మరి మూడేళ్లలో ఒక్క పనైనా అయ్యిందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ ఎమ్మెల్యే ఏమన్న పని చేసిండా.. ఆలోచించాలన్నారు. నన్ను అడిగితే బీఆర్ఎస్ ఏం చేసిందంటే నిర్మల్‌ను జిల్లా చేసినం, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ తెచ్చినం, నిర్మల్‌కు కలెక్టర్‌ను, ఎస్పీని తెచ్చి కూసబెట్టినం, నిర్మల్‌లో సదర్మాట్ బ్యారేజీ కట్టినం, ఇలా చెప్పమంటే వెయ్యి పనులు ఉన్నాయన్నారు. కానీ.. నేను అడుగుతున్నా బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలను గెలిపిస్తే ఈ ఆదిలాబాద్ జిల్లాకు ఏం లాభం జరిగింది. ఆదిలాబాద్‌లో సీసీఐ ప్రాజెక్ట్ ఉంటది దాన్ని ఇవాళ తుక్కు కింద అమ్మేస్తున్నంటే.. ఒక్క బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడడం లేదన్నారు. నిర్మల్ జిల్లాకు చట్ట ప్రకారం రావాల్సిన నవోదయ పాఠశాలను బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇస్తలేదన్నారు. మీ ఎమ్మెల్యే బీజేపీ ఎల్పీ లీడర్.. మమ్ములను ప్రధాన ప్రతిపక్ష పార్టీని రోడ్డు మీద ఆపితే ఆయన ఏం మాట్లాడరు అన్నారు. మా మహిళ ఎమ్మెల్యేల జుట్టుపట్టి గుంజినా, చీర పట్టి గుంజినా మీ ఎమ్మెల్యే నోరు మెదపడం లేదన్నారు. కాంగ్రెస్ మీద మాట్లాడానికి మీ ఎమ్మెల్యేకు నోరు వస్తలేదన్నారు

## పెద్దమాలిని, చిన్న మాలీని,మేడిపల్లి ఆదివాసి గిరిజనులతో కలిసి దండారీ సంబరాలు నిర్వహణ

**పల్లె నిద్ర చేసిన ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళ కార్యదర్శి బి.అదిత**



**నవంబర్11,సిర్పూర్-టి కానిస్టేన్సి కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలో ఆల్ ఇండియా జాతీయ కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యదర్శి బి. అదిత ఆదివాసి గ్రామాలలో అకస్మిక పర్యటనలో భాగంగా కాగజ్నగర్ మండలంలోని పెద్దమాలిని,చిన్న మాలిని అదేవిధంగా సిర్పూర్(టి)మండలంలోని మేడిపల్లి గ్రామాల్లో పర్యటించి గిరిజన ఆదివాసి మహిళలతో కలిసి దండారి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆదివాసి గిరిజన మహిళలతో కలిసి పల్లె నిద్ర చేశారు అనంతరం ఆలిండియా కాంగ్రెస్ మహిళ కార్యదర్శి బి. అదిత మాట్లాడుతూ.... గిరిజన గ్రామాల్లో ఆదివాసుల సాంప్రదాయల పద్ధతి ప్రకారం నిర్వహించిన దండారి కార్యక్రమాల్లో పాల్గొని సర్పంచ్ మణిక్యరావు,అనిత బాయి, డోబి పటేల్, కుర్ర మారుతి, ఓదేలు, నాగేష్,గోపాల్, నాతో కలిసి దండారి కార్యక్రమంలో పాల్గొని, ఆదివాసులతో కలిసి దండారి వేడుకలను ఘనంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఆదివాసి గిరిజన మహిళలతో కలిసి ఆదివాసి గ్రామాల్లో ఆదివాసులతో కలిసి పల్లెనిద్ర చేయడం ఎంతో ఆనందదాయ కంగా సంతోషకరంగా ఉందని అన్నారు. పల్లెనిద్ర చేయడం వల్ల ఆదివాసి గ్రామాలు నివసిస్తున్న ప్రజలు ఎలాంటి సమస్యల్లో నివసిస్తున్నారో అర్థం చేసుకోవడంతో పాటు గ్రామాల్లో విద్యుత్, మంచినీటి, సిగ్నల్ సమస్యలతో పాటు వారి ఆర్థిక పరిస్థితులపై అవగాహన చేసుకోవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఆదివాసి గ్రామాల ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు.ఆదివాసి గ్రామాల ప్రజలను పరిష్కరించే దిశగా కృషి చేస్తూ పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా కార్యదర్శి బి. అదిత తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గిరిజన ఆదివాసి మహిళలు యువతి,యువకులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ హర్ష చౌదరి ప్రత్యేక చొరవ తీసుకొని రెవెన్యూ సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరించడం అభినందనీయం

**సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ రావు**



**నవంబర్11,సిర్పూర్-టి నియోజకవర్గం ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి): మండల కేంద్రంలో ఈ రోజు సిర్పూర్ కాగజ్నగర్ డివిజన్ సబ్ కలెక్టర్ హర్ష్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సిర్పూర్(టి)శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని అధికారులతో కలిసి భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్న సబ్ కలెక్టర్ హర్ష చౌదరిని అభినందించారు. అనంతరం సిర్పూర్ టి ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ... పలువురి డీఎస్ పెండింగ్ సమస్యలను పరిష్కరించి పట్టాలు అందజేయడం జరిగిందని అన్నారు. అన్ని మండల కేంద్రాల్లో ఇటువంటి రెవెన్యూ సదస్సులు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రహీముద్దీన్, సర్పంచ్ ఒడ్డేటి నాగమణి నన్నయ్య, వార్డు మెంబర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.